మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

# కేసీఆర్‌కు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చిన చంద్రబాబు..

**టీడీపీ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షులు బి.రాములు**



**వనపర్తిప్రతినిధి, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** రాష్ట్రాల విభజన అనంతరం 2019 ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ అధికారంలో రావడంతో నారాచంద్రబాబుకు జగన్ గిఫ్టు ఇచ్చినట్లు కేసీఆర్ అవహేళన చేసి మాట్లాడరని. నేడు తెలంగాణలో కేసీఆర్ ఓటమి తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రిటర్న్ గిఫ్ట్‌గా ఇచ్చినట్లు తేదేపా నాగర్ కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షులు బొలమోని రాములు అభివర్ణించారు. మంగళ వారం జిల్లా కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ. జెడ్పిటిసి గొల్ల వెంకటయ్యతో కలిసి వారు మాట్లాడుతూ కేసిఆర్, కేటీఆర్‌ల విచిత్రమైన భాష, అహంకారంతో కూడుకున్న చర్యలు తెలుగు దేశం పార్టీని ఆంధ్ర పార్టీగా ప్రచారం చేశారని అన్నారు. తదేపా పార్టీ శ్రేణులు, అభిమానులు కాంగ్రెస్ పార్టీతో కలిసి బిఆర్ఎస్ పార్టీకి నేడు ఘోరమైన ఓటమికి గురిచేశారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో మద్యం డబ్బులు విచ్చలవిడిగా పంపిణీ చేసిన ఓటమిపాలయ్యాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేశా మని చెప్పుకునే కేసిఆర్ ఇలాంటి చర్యలకు పాల్పడడం విడ్డూరమని దుయ్యబ ట్టారు. బిఆర్ఎస్ సంక్షేమ పాలనలో రాష్ట్రం ఐదు లక్షల కోట్లకు పైగా అప్పుల పాలు అయిందని, అయినా నేడు అధికారం చేపట్టబోయే కాంగ్రెస్ ఇతర పార్టీల వారితో కలుపుకొని పోయి ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో పాటు గత ప్రభుత్వ సంక్షేమ పథకాలను కూడా అమలు చేయాలన్నారు. రైతులకు పంటల సీజన్ ప్రారంభమైందని, రైతు బంధు పథకాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు. అలాగే రైతుల రెండు లక్షల వరకు బ్యాంకుల రుణమాఫీని కూడా వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసి పోటీ చేసేందుకే మద్దతు తెలపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆవుల శీను, యాదగిరి, ఏర్పుల చిన్నయ్య, బాలరాజు, దస్తగిరి, గట్టు రాధాకృష్ణ, బాలయ్య, చిట్యాల బాలరాజు, గంధం బాలరాజు పాల్గొన్నారు.

# జెడ్పీటీసీ నుంచి సీఎం దాకా.. పాలమూరు బిడ్డ..!

**- రాష్ట్ర అత్యున్నత పదవి సాధించిన రేవంత్‌రెడ్డి**

**- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు..**



**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్5, ప్రభాతవార్త:** పాలమూరు బిడ్డ మరోసారి చరిత్ర తిరగరాయనున్నారు. రేవంత్‌రెడ్డి జెడ్పీటీసీ నుంచి అనతికాలంలోనే సీఎం పదవిదాకా ఎదిగిన ఆయన రాజకీయప్రస్థానం చరిత్ర లిఖించదగ్గ రోజు వచ్చింది. టీపీసీసీ అధ్యక్ష పదవీబాధ్యతలు చేపడుతూ ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి ప్రభుత్వం ఏర్పాటులో ఆయన కృషిఎనలేనిది. పాలమూరు బిడ్డ సీఎంగా ఎదగడంపై ఉమ్మడి జిల్లాలోని పార్టీ శ్రేణులు సంబురాల్లో మునిగితేలుతున్నారు. పార్టీ అధిష్టానం రేవంత్‌రెడ్డిని సీఎంగా ప్రకటించడంతో పటాకులు కాల్చి మిఠాయిలు తినిపించుకున్నారు. ఊరూరా ర్యాలీలు నిర్వహించి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వచ్చిందని ధీమా వ్యక్తం చేశారు. జయహో రేవంతన్నా అంటూ నినాదాలు చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రధానరహదారిపై పటాకులు కాల్చి తమ సంతోసాన్ని వ్యక్తం చేశారు.



మహబూబ్‌నగర్‌లో సంబురాలు చేసుకుంటున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

పోరాట పటిమ కలిగిన వ్యక్తిగా పేరొంది... ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగిన వ్యక్తి. ప్రతిపక్ష నాయకుడిగా పాలకులపై ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటు పడుతూ సమస్యల సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు. ప్రతిపక్షంలో ఉన్న పాలకుల వలె నమ్మిన సిద్ధాంతం కోసం, నమ్మిన కార్యకర్తలకు, పార్టీకి నమ్మకద్రోహం చేయకుండా తనదైన శైలిలో ప్రజల మధ్యే ఉంటూ సుపరిపాలన అందించిన ప్రజా ప్రతినిధుడిగా పేరు గడించారు. నమ్మిన సిద్ధాంతం కోసం కటకటాలను సైతం లెక్క చేయకుండా పోరాట యోధుడిగా మడమ తిప్పని రాజకీయ యోధుడిగా సుదీర్ఘ కాలం పాలకుల గుండెల్లో గుబులు పుట్టించే నాయకుడిగా ఎదిగారు. రాజకీయ ప్రస్థావం లేని ఓ సామాన్య వ్యవసాయ కుటుంబంలో జన్మించి సామాన్య పొరుడి నుంచేపేద ప్రజలకు అండగా ఉంటూ అలుపెరుగని పోరాటానికి నాంది పలుకుతూ నేడు ఓ జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్న ఎత్తుకు ఎదిగిన వ్యక్తి ఎనుముల రేవంత్‌రెడ్డి. ప్రశ్నించే తత్వం, ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగిన ఆయన ధీరత్వమే నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎంపిక కావడానికి నాంది పలికింది. 20 సంవత్సరాలుగా ప్రతిపక్ష హోదాలో ఉండి అలుపెరుగని పోరాటాలు చేస్తూ ఎన్నో సమస్యలు, ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని నేనున్నానే ధైర్యాన్ని కల్పించి ఒంటరి పోరాటానికి సిద్ధమై నేడు తెలంగాణ రాష్ట్ర ప్రజల మన్ననలను పొంది మీ వెంటే మేమందరం ఉంటామని ప్రజలు మెచ్చిన నాయకుడిగా ఎదిగిన ఎనుముల రేవంత్‌రెడ్డి.

*నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 05 ప్రభాతవార్త*

# ప్రశ్నించే గొంతుకే పాలక పగ్గాలు..!

## నాడు బూర్గుల... నేడు రేవంత్....



కొండారెడ్డిపల్లిలో రేవంత్‌రెడ్డి స్వగృహం



రేవంత్‌రెడ్డి చదువుకున్న పాఠశాల



పాత్రికేయుడిగా పనిచేసిన (ఫైల్)

**రేవంత్ కుటుంబ నేపథ్యం...**

1969లో ఎనుముల రామచంద్రమ్మ నర్సింహ్మారెడ్డి దంపతులకు 4వ సంతానంగా ఎనుముల రేవంత్‌రెడ్డి నాగర్‌కర్నూల్ జిల్లా, అచ్చంపేట నియోజకవర్గం, వంగూరు మండలం, కొండారెడ్డిపల్లి గ్రామంలో జన్మించారు. రేవంత్ తల్లిదండ్రులకు ఏడుగురు మగ సంతానం, ఒక ఆడబిడ్డ. రేవంత్‌రెడ్డి ప్రాథమక విద్యాభ్యాసం కొండారెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 1 నుంచి 5 వరకు, 6,7 కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో, 8 నుంచి 10వరకు వనపర్తి ప్రభుత్వ పాఠశాలలో పూర్తి చేశారు. ఇంటర్మీడియట్ వనపర్తి లోని తన సోదరుడు కీ॥శే॥ ఎనుముల భూపాల్‌రెడ్డి నివాసంలో ఉండి పూర్తి చేశారు. డిగ్రీ హైదరాబాద్ లోని కళాశాలలో, ఫైన్ ఆర్ట్స్ ప్రత్యేక సబ్జెక్టుగా పూర్తి చేశారు. డిగ్రీ అనంతరం హిమాయత్‌నగర్‌లోని ప్రింటింగ్ ప్రెస్ నిర్వహించారు. అదే సమయంలో సూదిని జైపాల్‌రెడ్డిని సోదరుడి కుమార్తె సూదిని గీతను ప్రేమించి పెద్దల అంగీకారంతో ప్రేమ వివాహం చేసుకున్నారు. రేవంత్‌రెడ్డి, గీత దంపతులకు ఒక కుమార్తె నహిమిష. జూబ్లీహిల్స్ క్లబ్ సెక్రటరిగా సొసైటీ ఎన్నికల్లో గెలుపొందారు. అంతకు ముందు జాగృతి అనే దినపత్రికలో పాత్రికేయుడిగా పనిచేశారు.

**రాజకీయ ప్రస్థానం....**

మిడ్జిల్ జెడ్పీటీసీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై 2007లో గెలుపొందారు. జెడ్పీటీసీగా గెలుపొందిన అనంతరం టీడీపీ పార్టీలో చేరారు. శాసనసభ ఎన్నికల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం నుంచి 2009, 2014 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రతిపక్ష పార్టీ టీడీపీ పార్టీలో చురుకైన నాయకుడిగా గుర్తింపు పొందారు. రేవంత్‌లోని చురుకుతనం, పదునైన ప్రసంగాలు టీడీపీ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు గుర్తించి తెలంగాణలో టీడీపీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. రాజకీయంగా నిలబడాలంటే ఆర్థిక బలం అవసరం కావడంతో రియల్ వ్యాపారం చేసి ఆర్థికంగా స్థిరపడ్డారు. తెలంగాణ ఉద్యమం అనంతరం పరిణామాలతో టీడీపీ పార్టీ నుంచి అనేక మంది నాయకులు ఇతర పార్టీలకు వెళ్లిన సందర్భంలో రేవంత్‌రెడ్డి ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2017 అక్టోబర్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి చెంది 2019 లో ఎంపీ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి నుంచి పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొందారు. కేసీఆర్ నిరంకుశ పాలనను తన గళంతో చట్ట సభల్లో వినిపించారు. రేవంత్‌రెడ్డిలోని పోరాట పటిమను గుర్తించిన కాంగ్రెస్ అధిష్టానం పీసీసీ పదవిని కట్టబెట్టింది. ప్రజా స్వామ్యం ఎక్కువగా ఉండే కాంగ్రెస్ పార్టీలో అనేక అవమానాలన ఎదుర్కొన్నారు. ఎన్ని అవమానాలు, అడ్డంకులు ఎదురైన లక్ష్యం వైపే ప్రయాణించారు. పార్టీ ప్రతిపక్ష నాయకుడి ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావడానికి పాదయాత్రలు, ధర్నాలు, చేసి ప్రజా పోరాటాలను నిర్వహించారు. పార్టీలోని గ్రూపులను సమన్వయం చేయడానికి తనదైన శైలిలో ప్రసంగాలు చేసి మీడియా ద్వారా యువ నాయకులతో ఉత్తేజం నింపారు. 2021 జూన్‌లో కాంగ్రెస్ అధిష్టానం రేవంత్‌రెడ్డిని టీపీసీసీ ప్రెసిడెంట్‌గా నియమించడంతో మరింత దూకుడు పెంచి తన మాటల తూటాల ద్వారా కేసీఆర్, కేటీఆర్‌లను విమర్శించి ప్రజల్లో ప్రతిపక్ష నాయకుడిగా చెరగని ముద్ర వేసుకున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల టికెట్ల విషయంలో తనదైన శైలిలో గెలుపు గుర్రాలకు టికెట్లను ఖరారు చేసి, ఇతర పార్టీల్లోని అసమ్మతి వర్గ నాయకులను పార్టీల్లో చేర్చి పార్టీ గెలుపుకు అహర్నిశలు కృషి చేశారు. పార్టీ అగ్రనాయకులను తెలంగాణలోని అన్ని నియోజకవర్గాల్లో సభలు, సమావేశాలు నిర్వహించి జోష్ నింపారు. ఈఎన్నికల్లో అన్ని తానై అధిష్టానంతో సమన్వయంగా పనిచేసి సుడిగాలి పర్యటనతో కాంగ్రెస్ పార్టీని ఒంటిచేతితో నడిపించారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన సంఖ్యను సాధించింది. రెండు చోట్ల - మిగతా2లో..



స్వగ్రామంలో దసరా పండుగకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న రేవంత్‌రెడ్డి ఫైల్

# ప్రజా సేవకుడు వంశీకృష్ణకు మంత్రి పదవి కేటాయించాలి...

**-నలుగురు ఎమ్మెల్యేల గెలుపుతో అధ్యక్ష పదవికి వన్నె... - కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీకి అండగా...**



**అచ్చంపేట, డిసెంబర్ 05 ప్రభాతవార్త:** తాను నమ్ముకున్న కార్యకర్తల నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా అధికారం లేకున్న నాలుగు పర్యాయాలు ఓటమి పాలైనప్పటికి కార్యకర్తలతో అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ అచ్చంపేట నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో ఏ సమయంలోనైనా కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన సందర్భంలో నేనున్నానే భరోసాను కల్పించి మీలో ఒకడినని నిరూపించారు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ. ఎమ్మెల్యే టికెట్ ఆశించి బరిలో నిలిచినప్పటికి తెలంగాణ ఉద్యమ సమయంలో రెండు పర్యాయాలు, అంతకు ముందు ఓటమి ఎదురు చూసినప్పటికి కూడా తాను నమ్ముకున్న వైద్య సేవలను ప్రజలకు, తన కార్యకర్తలకు వంశీకృష్ణ సతీమణి డాక్టర్ అనురాధతో కలిసి సీబీఎం ట్రస్ట్ పేరిట సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేసి పేద ప్రజలకు అండగా నిలిచారు. 1994 నుంచి 2023వరకు కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన నాయకుడిగా పేరొంది ఒకే పార్టీని నమ్ముకొని తాను నమ్ముకున్న పార్టీకి ఒక కార్యకర్తగా, ఒక నాయకుడిగా, ఒక సైనికుడిగా పనిచేస్తూ ముందు కుసాగారు. తనకు ఎన్ని పార్టీలు, ఎన్ని అవకాశాలు కల్పించినప్పటికి పార్టీని వీడకుండా పార్టీలోనే కొనసాగారు. నాగర్‌కర్నూల్ జెడ్పీ చైర్మన్, మంత్రి పదవులు అందిస్తామని బీఆర్ఎస్‌లో చేరమని ఒత్తిళ్ల తీసు కొచ్చినప్పటికి పదవులను ఆశించకుండా ఎంతో మంది రాజకీయంగా, ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులకు గురి చేసిన తాను నమ్ముకున్న పార్టీని వీడలేదు చిక్కుడు వంశీకృష్ణ. పేద ప్రజలకు ఆసరాగా ఉండాలని, ప్రజా సేవకే నా జీవితం అంకితం కావాలనే సంకల్పంతో ప్రజల మధ్యలో ఉం టూ ప్రజల కోసం పాటు పడుతూ పార్టీని కష్ట కాలంలో నెట్టుకొచ్చారు. నాగర్‌కర్నూల్ జిల్లా డీసీసీ అధ్యక్షులుగా పదవి చేపట్టి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి అధ్యక్ష పదవికి సార్థకంగా జిల్లాలోని నలుగురు ఎమ్మెల్యేలను గెలిపించుకొని జిల్లా అధ్యక్ష పదవికి వన్నె తెచ్చారు. ఎస్సీ కమ్యూనిటీ నుంచి వచ్చిన వ్యక్తి తన పార్టీ బాధ్య తలను భుజాన వేసుకొని ముందుకు సాగించి 15 సంవత్సరాలు కార్యకర్తలే నా బలమంటూ కార్యకర్తల కష్ట సుఖాల్లో పాలు పంచుకొని ముందుకు సాగారు. 2023 ఎన్నికల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాలో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఎస్సీ సామాజిక వర్గ ఉన్నత విద్యావంతులు డాక్టర్ వం శీకృష్ణ. నల్లమల్ల మారుమూల గ్రామంలో చిన్న కుటుంబంలో జన్మించి పేద ప్రజల కష్ట నష్టాలు తెలిసిన ఏకైక నాయకుడు. డాక్టర్ వృత్తికే వన్నె తెచ్చిన పేదలఆశాజ్యోతి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ. పార్టీని నమ్ముకొని కార్యకర్తలే నా కుటుంబం. నా బలమంటూ అహర్నిశలు పనిచేస్తూ ప్రజల మధ్యలోనే ఉంటున్న నాయకుడికి జరగనున్న మంత్రివర్గ విస్తరణలో వైద్య ఆరోగ్యశాఖమంత్రి పదవిని అందిస్తే అచ్చంపేట నియోజకవర్గంలోని పేద ప్రజలకు వైద్య సేవలందించడంతో పాటు ఈ ప్రాంత అభివృద్ధి మరింత చోటు చేసుకుంటుందని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. తెలంగాణరాష్ట్రంలోనే వెనుకబడిన ప్రాంతం అచ్చంపేట నల్లమల్ల ప్రాంతం. 10సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో విద్య, వైద్యానికి నోచుకోకుండా ఎన్నో అవస్థలు పడుతూ ఇబ్బందులు పడిన పేద ప్రజలకు విద్య, వైద్యాన్ని అందించేందుకు వంశీకృష్ణ పాటు పడుతా రని ఆయనకు మంత్రి పదవి అప్పగించాలని పలువురు కోరుతున్నారు. అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన 100 పడకల ఆసుపత్రిలో వైద్యం నామమాత్రంగానే కొనసాగుతుందని, సరిపడ వైద్య సిబ్బంది, వైద్యులు, పరికరాలు లేకపోవడం వల్ల ఈ ప్రాంత పేద ప్రజలకు అపాయం జరిగితే అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఆసుపత్రులకు తరలి వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని, అలాంటి పరిస్థితిని రూపుమాపి ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు పాటు పడే విధంగా డాక్టర్ వంశీకృష్ణకు మంత్రి పదవి అప్పగించాలని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మేఘారెడ్డి గెలుపు పట్ల మొక్కు చెల్లించిన కాంగ్రెస్ కార్యకర్త..

**108 కొబ్బరికాయలు కొట్టి ఆలయంలో పూజలు**



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి విజయం సాధిస్తే 108 కొబ్బరి కాయలతో మొక్కు చెల్లిస్తానని వనపర్తి పట్టణంలో 7వ వార్డు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మన్యం మొక్కుకున్నారు. తూడి మేఘారెడ్డి ఎమ్మెల్యేగా భారీమెజార్టీతో గెలిచిన సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మన్యం జిల్లా కేంద్రంలోని పీర్లగుట్ట ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్లచందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరేరాములు, నాయకులు రాము, కాంతు కుమార్‌మహేష్, కార్తీక్, రవి, మన్నెంకొండ, వెంకటేష్, ఏర్పుల రాములు, వెంకటేష్, శివ, రాఘవేంద్ర, లక్ష్మి కాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

# కాబోయే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్‌రెడ్డి



**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు 05 ప్రభాతవార్త :** కాబోయే ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్‌రెడ్డిని మాజీ ఎమ్మెల్యే సీతా దయాకంరెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. దివంగత కొత్తకోట దయాకర్‌రెడ్డి సతీమణి మాజీ ఎమ్మెల్యే సీతమ్మ వారి కుటుంబ సభ్యులు కొత్తకోట సిద్ధార్థరెడ్డి, కొత్తకోట కార్తీక్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా సీతా దయాకర్‌రెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం కొరకు యంగ్ అండ్ డైనమిక్ లీడర్ రేవంత్‌రెడ్డి ఎనలేని కృషి చేశారని రాష్ట్రంలో ఉండే ప్రతి ఎమ్మెల్యే కూడా రేవంత్‌రెడ్డికి సహకరించి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో దూసుకుపోవడం కొరకు ప్రతి ఒక్కరు సహకరించాలని వారు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# అలంపూర్‌లో పట్టు నిలుపుకున్న ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి..

**తన మార్కుతో అలంపూర్ నుండి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా విజయుడును భారీ మెజార్టీతో గెలిపించుకున్న ఎమ్మెల్సీ చల్లా**

**కౌంటింగ్‌లో 22 రౌండ్ల వారిగా బిఆర్ఎస్ పార్టీకి వచ్చిన మెజార్టీ**



అలంపూర్ ఎమ్మెల్యేగా విజయుడు గెలుపొందడంతో ఇద్దరిని పూలమాలతో సత్కరించిన పార్టీ శ్రేణులు

**ఇటిక్యాల, డిసెంబరు 05 ప్రభాతవార్త :** అలంపూర్ నియోజకవర్గంలో తన మద్దతుదారుడు బిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా విజయుడును భారీ మెజార్టీతో గెలిపించుకుని మరోసారి ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి తన పట్టును నిలుపుకున్నారు. అలంపూర్ నియోజకవర్గంలోని ఉండవెల్లి మండలం పుల్లూరు గ్రామానికి చెందిన మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి మనువడు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రాంరెడ్డికి నియోజకవర్గంలో మంచి పేరు పట్టు ఉన్న నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. మొదటి నుండి ఆ కుటుంబం కాంగ్రెస్ పార్టీతో అనుబంధం కలిగి ఉండింది. అయితే 2022 డిసెంబర్ 8వ తేదీన ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలోకి చల్లా వెంకటరామిరెడ్డి చేరారు. నాలుగు నెలల అనంతరం మార్చి నెలలో ఎమ్మెల్యేల కోటాకింద ఏకగ్రీవంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీగా ఆయన ఎన్నికయ్యారు. అప్పటినుండి పార్టీలో ముఖ్యమంత్రి కెసిఆర్ మంత్రి కెటిఆర్ అండదండలతో పార్టీలో సముచిత స్థానం పొందారు. అయితే అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లేందుకు గాను 3 నెలల కిందటే అలంపూర్ నియోజకవర్గం నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహం పేరు కెసిఆర్ స్వయంగా ప్రకటించారు. కాని నామినేషన్ల పర్వం కొనసాగుతుండగా పేరు ప్రకటించిన సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహాంకు నవంబర్ 8వ తేదీ అయినా బీఫామ్ ఇవ్వకపోవడం. అదేవిధంగా నవంబర్ 8వ తేదీ సాయంత్రం కెటిఆర్ స్వయంగా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి బలపర్చిన విజయుడుకు బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వడం జరిగిపోయినది. 9వ తేదీన నామినేషన్ వేయగా ప్రచారం అనంతరం ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి తన రాజకీయ చతురతతో కాంగ్రెస్ ఇతర పార్టీల నుండి అలాగే చల్లా అభిమానులు. సానుభూతి పరులు పెద్దఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరిపోయారు. 15 రోజుల్లో జరిగిన ప్రచారంలో దూకుడు పెంచి ఏడాది కిందట సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహాంకు దూరమైన వ్యతిరేకవర్గం జడ్పీటిసిలు, ఎంపిపిలు, మున్సిపల్ ఛైర్మన్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి దగ్గరకు చేరిపోయి ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి సూచనల మేరకు అభ్యర్థి విజయుడు గెలుపుకోసం క్రియాశీలకంగా ఎన్నికల్లో పనిచేసి ఎమ్మెల్యేగా విజయుడును భారీ మెజార్టీతో గెలిపించుకున్నారు. అదేవిధంగా ఎన్నికల కౌంటింగ్ సమయంలో 22 రౌండ్ల వారిగా 7 మండలాలలో ప్రతి మండలం నుండి 3వేలు 5.10 వేల చొప్పున మెజార్టీతో ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి బలపరిచిన విజయుడు అలంపూర్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్‌పై గెలుపొంది రికార్డు సృష్టించి మరోసారి అలంపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి తన మార్కును చూపించారు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి పార్టీ అధినేత కెసిఆర్. కెటిఆర్‌లతో పార్టీలో చేరిన సమయంలో పార్టీ ముందు పెట్టిన ఒప్పందం మేరకు అలంపూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ తరపున తన మద్దతుదారునికి టికెట్ ఇవ్వాలని పట్టుబట్టి సిట్టింగ్ ఎమ్మెల్యేకు కాకుండా తన మద్దతుదారునికి టికెట్ ఇప్పించుకొని 30.573 ఓట్ల భారీ మెజార్టీతో గెలిపించుకుని పార్టీకి ఇచ్చిన మాటను ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి నిలబెట్టుకోవడంలో సఫలీకృతులయ్యారు. కాగా ఆదివారం జరిగిన ఎన్నికల కౌంటింగ్‌లో 22 రౌండ్ల వారిగా 3 నుండి 5 వేలు ఆపై ఐజ మండలంలో 10 వేల చొప్పున అధికార పార్టీకి మెజార్టీ వచ్చింది. దీంతో మరోసారి ఎమ్మెల్సీ చల్లా వెంకటరామరెడ్డి అలంపూర్ నియోజకవర్గంలో తనకున్న పోల్ మేనేజ్‌మెంట్‌ను పక్కాగా చేసి ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు గెలుపుకోసం ప్రణాళికలు రచించారు. అంతేకాక ముఖ్య నాయకులతో సమన్వయం చేస్తూ అధికార పార్టీకి గ్రామాలలో ఓట్లు పడే విధంగా కెసిఆర్ అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటర్లను తమవైపుకు తిప్పుకున్నారు. అలంపూర్ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహాం, మాజీ ఎంపి మంద జగన్నాథం, బిఆర్ఎస్ పార్టీ టికెట్ కోసం పోటీపడగా చివరకు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి సూచించిన వ్యక్తికి టికెట్ అధిష్టానం ఇవ్వడంతో చేసేదేమి లేక ఎమ్మెల్యే అబ్రహాం, మాజీ ఎంపి మంద జగన్నాథం, పలు మండలాల జడ్పీటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు ఎన్నికలకు వారం, పదిరోజుల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారంతా అలంపూర్ మరో మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాశరెడ్డి కూడా ఎన్నికల చివరి ప్రచారంలో వారంతా కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్ గెలుపుకోసం ప్రచారం కూడా నిర్వహించారు. ప్రభుత్వ వ్యతిరేకత ఉన్న అలంపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ చల్లా వెంకటారాంరెడ్డి ప్రచారంలో జోరుపెంచి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే గెలుపుకోసం పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించుకుని పార్టీలో తన సత్తాను చాటుకున్నారు. అంతేకాక 2009, 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీల నుండి అబ్రహాం సంపత్‌కుమార్‌ను కూడా ఎమ్మెల్సీ చల్లా వెంకటారాంరెడ్డి ఎమ్మెల్యేలుగా గెలిపించిన చరిత్ర ఉంది. మూడోసారి అలంపూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలవడంతో శ్రేణులు ఆనందంలో ఉన్నారు. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 64 మంది ఎమ్మెల్యేలు గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుండగా అలంపూర్ నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేగా మిగిలిపోవడంతో గెలిపించిన ప్రజలు నిరుత్సాహంలో పడిపోయారు.



# శాసనసభ ఎన్నికల లెక్కింపు సామాగ్రికి పటిష్ట భద్రత కల్పించిన జిల్లా కలెక్టర్



**గద్వాల ప్రతినిధి డిసెంబర్ 5 ప్రభాతవార్త:** సాధారణ శాసనసభ ఎన్నికల లెక్కింపు సామాగ్రికి పటిష్టభద్రత కల్పించినట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం గోనుపాడు సమీపం నందు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కౌంటింగ్ ముగిసిన అనంతరం గద్వాల్, అలంపూర్ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల స్టాట్యూటరీ నాన్ స్టాట్యూటరీ పిఠ డైరీ, ఫారం 17సి, మాక్ పోల్ స్లిప్స్ వివిప్యాట్ స్లిప్స్, ఈవీఎం కవర్స్ స్క్రూటినిటీ కవర్స్, టెండర్ బ్యాలెట్ పేపర్స్, ఈవీఎం బ్యాలెట్ పేపర్స్ ట్రంక్ పెట్టెలో భద్రత పరచి, స్ట్రాంగ్ రూములోని వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో సీలు వేయడం జరిగిందని, భద్రత కట్టుదిట్టుగా ఉండేలా చర్య తీసుకున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, చీర్ల శ్రీనివాసులు, ఆర్‌డిఓ చంద్రకళ, ఎన్ డి సి సుబ్రహ్మణ్యం, తాసిల్దార్ నరేందర్, సరితరాణి, సెక్షన్ సూపరింటెండెంట్ నరేశ్, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



## జాతీయ స్థాయికి ఎంపికైన వెన్నచర్ల విద్యార్థిని శివమణి



విద్యార్థిని శివమణిని సన్మానిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 05 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర స్థాయి 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ పోటీలు 2023 బేగంపేట లోని సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్‌లో నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి 132 చిల్డ్రన్స్ సైన్స్ ప్రాజెక్టు పోటీల్లో పాల్గొన్నారు. వీటిలో జాతీయ స్థాయికి కేవలం 13 ప్రాజెక్టులు ఎంపిక య్యాయి. నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి జెడ్పీహెచ్‌ఎస్ వెన్నచర్ల పాఠశాల విద్యార్థిని శివమణి అనే విద్యార్థిని రూపొందించిన ఆవు బూడిద మరియు ఔషధ గుణాలు కలిగిన మొక్కల బూడిదతో ధాన్యం నిల్వ సామర్థ్యం కూరగాయల నిల్వ సామర్థ్యాన్ని పెంపొందించడం అనే ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపికైంది. గైడ్ టీచర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల విద్యార్థిని శివమణి, గైడ్ టీచర్ రాజశేఖర్‌ను డీఈఓ గోవిందరాజులు అభినందించారు. గతంలో కూడా ఇదే పాఠశాల నుంచి అంతర్జాతీయ సైన్స్ ఫెయిర్‌లోబంగారు పతకం కూడాసాధించినట్లు డీఈఓ పేర్కొన్నారు. ఈ దఫా కూడా ప్రాజెక్టులో ఉత్తమ ప్రతిభ కనబర్చాలని డీఈఓ ఆకాంక్షించారు.

## కసిరెడ్డి గెలుపుకు సహకరించిన నాయకులకు ఘన సన్మానం



మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్‌తో పాటు పలువురిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కల్వకుర్తి, డిసెంబర్05 ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపుకు సహకరించిన కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ షాన్‌వాజ్‌ఖాన్, వెల్దండ సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్ యాదవ్, జీయాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్యయాదవ్‌లతో పాటు పలువురు యువ కాంగ్రెస్ నాయకులను కల్వకుర్తి పట్టణంలో కాంగ్రెస్ నాయకులు గజమాలలు, శాలవాలతో ఘనంగా సన్మానించారు. కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు అహర్నిశలు మీరు చేసిన కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు కౌన్సిలర్లు ఏజాస్,హన్మనాయక్, వికలాంగుల చైర్మన అబ్దుల్ సాజీద్‌అలీ, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల శ్రీకాంత్, నాయకులు కడారి సంతుయాదవ్, యాహియాఖాన్, సయ్యద్ ఖుద్దుస్,మజీద్‌ఖాన్,సయ్యద్ నసీర్,ముజీబ్, ఇంతియాజ్‌ఖాన్, సయ్యద్ నసీర్, ముజీబ్, ఇంతియాజ్‌ఖాన్; సిరాజ్, ఇర్ఫాన్, నిజాం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రాథమిక సహకార సంఘం ద్వారా వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

**కల్వకుర్తి, డిసెంబర్ 05 ప్రభాతవార్త:** 2023-24 వర్షకాలం ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రాథమిక సహ కార సంఘం ద్వారా వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పీఏసీ ఎస్ చైర్మన్ తలసాని జనార్దన్‌రెడ్డి తెలి పారు. మంగళవారం పీఏసీఎస్ కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏ గ్రేడ్ రకం వరికి రూ.2203లు, సాధారణ రకానికి రూ2183లుగా మద్దతు ధర ప్రకటిం చినట్లు ఆయన పేర్కొన్నారు. ధాన్య విక్రయించే రైతులు తేమ శాతం ఎక్కువగా ఉండేలా చూసుకోవాలన్నారు. రైతులు తమ ఫోన్‌నెంబరును ఆధార్, బ్యాంక్ ఖాతా నెంబర్లకు అనుసంధానం చేసుకున్నతర్వాతే ధాన్యా న్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని బయట విక్రయించకుండా ప్రాథమికసహకార సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే విక్రయించాలని ఆయన సూచించారు.ఇట్టి అవకాశాన్ని మంల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి

## బాధితుడికి మిత్ర ఫౌండేషన్ ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి రూరల్, డిసెంబర్5 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్‌నగర్ కాలనీకి చెందిన పుట్ట పర్వతాలు అనే వ్యక్తి అనారోగ్య సమస్యతో బాధపడుతున్నాడు. ఆర్థిక ఇబ్బందులు ఉండటంతో వైద్య సేవలు చేయించుకోలేని పర్వతాలు కుటుంబానికి మిత్ర ఫౌండేషన్ అండగా నిలిచింది. మంగళవారం మిత్ర ఫౌండేషన్ సభ్యులు పర్వతాలు కుటుంబాన్ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని వైద్య సేవల నిమిత్తం ఫౌండేషన్ ద్వారా రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచింది. ఫౌండేషన్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి ఎంతో మందికి ఆదర్శంగా నిలువడం పట్ల పలువురు ఫౌండేషన్ సభ్యులను అభినందిస్తున్నారు.

## అంటువాధ్యుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**పాన్‌గల్,డిసెంబర్ 5,ప్రభాతవార్త:** గ్రామాల్లో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి,అంటువ్యాధుల పట్లఅప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు వైద్య సేవలు అందించాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామయ్య అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే సందర్బంగా వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు నిర్వహించుకునేలా అవగాహన కల్పించాలన్నారు.పుట్టిన ప్రతి బిడ్డకు అన్ని రకాల టీకీకరణ పూర్తి చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రజలకుండా పరిశరాలన పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో ఆరోగ్య విస్తరణాధికారి కొండా శ్రీనివాస్ సూపర్వైజర్లు సంతోషమ్మ సుమన శ్రీహెల్త్ అసిస్టెంట్లు రామ్ చంద్రయ్య సతీష్ ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిహెచ్ఓ రామయ్య

# బీఆర్ఎస్ పాలనలో పల్లెలు,తండాల అభివృద్ధి

- గణనీయమైన ప్రగతితో మున్సిపాలిటీలు..
- ప్రజాతీర్పును శిరసావహిస్తాం..
- భూత్పూర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్

**భూత్పూర్,డిసెంబర్ 5,ప్రభాతవార్త:** ఎక్కడో ఏరిపారేసినట్టుగా ఉన్న మారుమూల శివారు గ్రామాలు,తండాలను అభివృద్ధి చేసిన ఘనత తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని బీఆర్ఎస్ భూత్పూర్ మండల అధ్యక్షుడు,మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ స్పష్టం చేశారు.రోడ్లు సైతం నోచుకోని మారుమూల శివారు గ్రామాలు,తండాలు బీటీ రోడ్లతో నేడు తమ ప్రభుత్వ పుణ్యమా అని నేడు కళకళలాడుతున్నాయన్నారు.అపరభగీరథుడై కేసీఆర్ గ్రామాల్లో చెర్వులను పునరుద్ధరించి,రిజర్వాయర్లను నిర్మించి వ్యవసాయాన్ని ముందుకు నడిపారని అన్నారు.గ్రామాల్లో ఎటుచూసినా పచ్చని పంటపొలాలతోను, నిండు కుండల్లా చెర్వులు దర్శనమిస్తున్నాయని పేర్కొన్నారు.మంగళవారం చైర్మన్ ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడుతూ రెండు సార్లు బీఆర్ఎస్‌కు అధికారం కట్టబెట్టిన తెలంగాణ ప్రజలు ఈ సారి మార్పును కోరుకున్నారని,తమ పాలనలో నిరుద్యోగులు కొంతవరకు నిరుత్సాహం చెందారన్నది కొంతవరకు వాస్తవమని,దేశానికి వెన్నెముక అయిన రైతన్నలకు రైతు బంధు,రైతు బీమా వంటి బృహత్తర కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడడం,అట్టడుగున దళితుల్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు మాజీ సీఎం కేసీఆర్ దళిత బంధును ప్రవేశపెట్టి వారిని ఆదుకున్నారని తెలిపారు.ఎన్నికల్లో గెలుపోటములు సహజమేనని, మూడో సారి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఉంటే మిగిలిపోయిన రిజర్వాయర్ల ప్రాజెక్టుల పనులు పూర్తయి రాష్ట్రం సస్యశ్యామలమయ్యేదని,ఆకలి జిల్లాగా,వెనకబడిన ప్రాంతంగా పేరొందిన ఉమ్మడి పాలమూరు జిల్లాలతో పాటు రంగారెడ్డి,నల్గొండ జిల్లాలకు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు రిజ ర్వాయర్ల ద్వారా నీరందించే దిశగా తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉండిందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.ఏదేమైనా ప్రజాతీర్పును శిరసావహిస్తున్నామని,రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పాలమూరు-రంగారెడ్డిని శీఘ్రమే పూర్తి చేసి రైతులకు సాగునీరందించాలని ఆయన కోరారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధికి నోచని గ్రామ పంచాయ తీలను మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేసి వాటిని అభివృద్ధి చెందిన పట్టణాలను తీర్చిదిద్దా రని,ఈ నేపథ్యంలో నూతనంగా ఏర్పడిన భూత్పూర్ మున్సిపాలిటీకి కోట్ల నిధులు కేటాయించి భూత్పూర్ పట్టణా న్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దడంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటే శ్వర్‌రెడ్డి పాత్ర ఎంతైనా ఉందని అన్నారు.తాను ఓడి పోయినప్పటికిని ఆల ప్రజలు,కార్యకర్తలకు ఎల్ల వేళలా అందుబాటులో ఉండి ఆదుకునేం దుకు సిద్దంగా ఉన్నట్లు మాజీ ఎమ్మెల్యే ఆల సోమవారం దేదరకద్రలో మీడియా సమావేశంలో పేర్కొన్నారని తెలిపారు.మాజీ సీఎం కేసీఆర్ పాలనలో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల నేతృత్వంలో మున్సిపల్ చైర్మన్‌గా తాను భూత్పూర్‌ను అన్ని రంగాలలో ముందుకు నడుపుతు న్నానని,దేశంలోనే భూత్పూర్‌కు ఉత్తమ మున్సి పాలిటీ అవార్డు దక్కడా నికి మాజీ ఎమ్మెల్యే ఆల నిధులు మంజూరు చేయించారని పేర్కొన్నారు. మున్సిపల్ అభివృద్ధికి,అవార్డు రావడానికి తనతో పాటు తన కమిషనర్, మేనేజర్ మున్సిపల్ సిబ్బంది కృషిచేశారని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ స్పష్టం చేశారు.



# ప్రశ్నించే గొంతుకు పాలక పగ్గాలు..!



దసరా పండుగ వేడుకల్లో రేవంత్‌రెడ్డి (ఫైల్)

మొదటి పేజీ తరువాయి భాగం..

పోటీ చేసి కేసీఆర్‌ను కామారెడ్డిలో 3వ స్థానానికి నెట్టివేశారు. రాజకీయాలకు రాకముందు నుంచే రేవంత్ మిత్ర మండలి ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలను చేపట్టారు. ఆది నుంచి నేటి వరకు కొండారెడ్డి పల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించిన తర్వాతే ఆయన అనుకున్న పనులను ప్రారంభించి పూర్తి చేస్తారు. ఆలయంలో పూజలు నిర్వహించకుండా ఏ పని కూడా ఇప్పటి వరకు మొదలు పెట్టలేదు. మొదలుపెట్టిన మధ్యంతరంలోనే ఆ పనులు నిలిచి పోతాయి. సెంటిమెంట్ ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి తలపెట్టిన పనులు దిగి ్విజయంగా పూర్తి చేయడంతో రాజకీయాల్లో ప్రవేశించినప్పటి నుంచి కూడా ఆలయంలో పూజలు నిర్వహించిన తర్వా తే నామినేషన్లు దాఖలు చేస్తూ విజయాన్ని సాధించుకుంటున్నారు.

**నాడు బూర్గుల... నేడు రేవంత్:** 1952లో హైదరాబాద్ ముఖ్యమంత్రిగా ఉమ్మడి పాలమూరు జిల్లాలోని షాద్‌నగర్ ప్రాంతానికి చెందిన బూర్గుల రామకృష్ణరావు ముఖ్య మంత్రిగా ఎన్నికయ్యారు. సుమారు 72 సంవత్సరాల తర్వాత ఉమ్మడి పాలమూరు జిల్లాలోని వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎనుముల రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నుంచి ముఖ్య మంత్రిగా అయ్యే అవకాశం లభిం చింది. 72 సంవత్సరాల కాలంలో ఎంతో మంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రులుగా చెలమాణి అయ్యారు కానీ తెలంగాణ ప్రాంతంలోని ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన వ్యక్తులకు సీఎం పదవి దక్కలేదు.2023 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొంది కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులుగా కొనసాగుతున్న ఎనుముల రేవంత్‌రెడ్డికి ముఖ్య మంత్రిగా అయ్యే అవకాశం దక్కడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం. వివిధ ప్రాంతాలకు చెందిన వ్యక్తులు ముఖ్యమంత్రు లుగా పనిచేశారు. 72 సంవ త్సరాల తర్వాత పాలమూరు బిడ్డకు సీఎం అయ్యే అవకాశం రావడంతో ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తు న్నారు. రేవంత్‌రెడ్డి సీఎంగా ప్రమాణ స్వీకారం చేసి 5 సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని సుభిక్షంగా నడిపించి తెలంగాణ ప్రాంతాన్ని అన్ని రంగా ల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని



రేవంత్‌రెడ్డి (ఫైల్)

# కార్యకర్తలు అధైర్యపడవద్దు అండగా ఉంటా..

- నిర్మాణాత్మకమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తాం...
- కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

**కల్వకుర్తి, డిసెంబర్05 ప్రభాతవార్త:** కార్యకర్తలు అధైర్యపడవద్దని అండగా నేనుంటానని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పేర్కొన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని వైఆర్ఆర్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు మార్పు కోరారని ఆయన పేర్కొన్నారు. కల్వకుర్తిలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఓటమి చెందడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తలు ఎవ్వరు అధైర్యపడవద్దని, తామందరికి అండగా నేనుంటానని భరోసా కల్పించారు. జైపాల్‌యాదవ్ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇక నుంచి నిర్మాణాత్మకమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని,కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీలు అమలయ్యే విధంగా ప్రశ్నిస్తామని, గ్యారెంటీలను అమలు చేసుకుందామన్నారు. నూతనంగా కాబోయే సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. కల్వకుర్తి ప్రాంతానికి చెందిన వ్యక్తి సీఎం కావడంతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ఆయన కోరారు. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే కసిరెడ్డికి కూడా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, వైస్ చైర్మన్ షాహేద్, పీఏసీఎస్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు సూర్యప్రకాష్‌రావు, బోజిరెడ్డి, సైదులుగౌడ్, పద్మ చిన్న, చైతన్య కిశోర్‌రెడ్డి, నూనె యాదమ్మశ్రీనుయాదవ్, తాహేర్‌అలీ, నీరటి రవీందర్, బీఆర్ఎస్ నాయకులు మధు, మారోజు మధు, నేరటి శేఖర్,శ్రీనివాసులు, నాగేష్‌గౌడ్, ముజ్జు, మల్లేష్, యాదగిరి, వెంకటయ్య తదితరులు ఉన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

# ప్రైవేట్ ఆసుపత్రులలో సాధారణ కాన్పులు జరగాలి

- జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ చంద్ర మోహన్

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్5,ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రతి ప్రైవేట్ ఆసుపత్రుల యందు 100 శాతం సాధారణ కాన్పులు జరగాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్.చంద్ర మోహన్ అన్నారు.మంగళవారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లకు,మేనేజ్మెంట్‌తో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం వారికి సూచనలు,సలహాలను అందించారు.ఈ సందర్బంగా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్.చంద్ర మోహన్ మాట్లాడుతూ సిజేరియన్ కాన్పులను చాల వరకు తగ్గించాలని,ప్రతి గర్భిణీ స్త్రీల యెక్క ఆరోగ్య పరిరక్షణకు యోగా శిక్షణ,మెడిటేషన్ గురించి కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు.సహజ సిద్ధమైన అహరపు అలవాటుల గురించి తెలియజేయాలని,సిజనల్ పండ్లను తీసుకోవాలన్నారు.గర్భిణీలకు ఆరోగ్య అలవాట్లపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరి బాధ్యత అని చెప్పారు. ప్లాస్టిక్ వాడకం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించాలని,ప్రతి యెక్క పేషంట్లను ఆత్మీయంగా పలకరించి వారిలో ఆత్మ ధైర్యం నింపాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.శ్రీనివాసులు,ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లు డా.మోహన్,డా సిద్దార్థ,మాస్ మీడియా అధికారి చంద్రయ్య,హెల్త్ ఎడ్యుకేటర్ మధు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ చంద్ర మోహన్

# కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వచ్చింది

- రాష్ట్రమంతా కాంగ్రెస్ రావాలని కోరుకున్నారు..
- కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు
- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బిచుపల్లి

**కొత్తకోట,డిసెంబర్ 5,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వచ్చిందని రాష్ట్రమంతా కాంగ్రెస్ రావాలని కోరుకొని కాంగ్రెస్ పార్టీని ప్రజలే గెలిపించుకున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బిచుపల్లి అన్నారు. మంగళవారం కొత్తకోట మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇది చారిత్రక విజయం,మన దేవరకద్ర కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూధన్‌రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు శ్రమించి,కష్టపడి పనిచేసి,గెలుపుకోసం కారకులైన ప్రతీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా కొత్తకోట మండలంలోని గ్రామా పట్టణ నాయకులు జిఎంఆర్ గెలుపు దిశగా లీడ్ ఇచ్చి గెలిపించిన్నందుకు కొత్తకోట మండలానికి ఇదొక్క మైలురాయిగా చెప్ప వచ్చని అన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,చొరవ చూపినా ఓటర్ మహాశయులకు కాంగ్రెస్ పార్టీకి ఓటువేసేలా అన్ని విధాలుగా శ్రమించారన్నారు.డిసెంబర్ మూడవ తారీకు వచ్చిన ఫలితాలలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే జి.మధు సూదన్ రెడ్డి విజయం కోసం పోరాటం చేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞ తలు తెలిపారు.జిఎంఆర్ గెలుపు కోసంమలుపు తిప్పిన నాయకులు మాజీ ఎంపీపీ రావుల జితేందర్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు పల్లెపాగు ప్రశాంత్, నాగరపు బీచ్పల్లి,కృష్ణారెడ్డి,గొల్లబాబు,ఎల్లంపల్లి నరేందర్‌రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.బిఆర్ఎస్ పార్టీని చిత్తు చిత్తుగా ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రజలకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బిచుపల్లి

## మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వాలి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అయూబ్ ఖాన్



**అమరచింత, డిసెంబర్5, ప్రభాతవార్త:** మక్తల్ కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి విజయం సాధించిన సందర్బంగా పిసిసి అధిష్టానం వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి,అయూబ్ ఖాన్ డిమాండ్ చేశారు. మంగళవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో మాట్లాడుతూ,ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో బీసీలకు చెందిన వాకిటి శ్రీహరి కాంగ్రెస్ పార్టీకి 30 సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఆయనను అధిష్టానం గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు.వెనుకబడిన మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసిన వెంబడే రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని, మక్తల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఆదరించిన ప్రజలకు అభినందనలు తెలిపారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



సమావేశంలో తగిన సలహా సూచనలు చేస్తున్న డాక్టర్ వంశీకృష్ణ

**వీపనగండ్ల,డిసెంబర్5,ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్ర పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఆశా డే సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా వంశీకృష్ణ మాట్లాడుతూ.ఆశ వర్కర్లకు నిర్దేశించిన లక్ష్యాన్ని చాలా మంది పూర్తి చేయలేదని నిర్దేశించిన లక్ష్యాన్ని వెంటనే పూర్తి చేయాలని విధులలో నిర్లక్ష్యం ఉండకూడదు అని అన్నారు.అదేవిధంగా మిజాంగ్ తుఫాన్ కారణంగా ప్రజల ఆరోగ్యం పట్ల ఆశా వర్కర్లు తగిన జాగ్రత్తలు ప్రజలకు వివరించాలని అన్నారు.చిన్నపిల్లల ఆరోగ్యం పట్లతల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి వైద్యులు,సూపర్వైజర్స్ స్టాఫ్ నర్స్,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా మధుసూదన్‌రెడ్డి గెలుపు పట్ల పూజలు

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్5,ప్రభాత వార్త:** దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యేగా మధు సూదన్‌రెడ్డి గెలుపు పట్ల మంగళవారం మదనాపురం మండలంల అజ్జకొల్లు గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.108 బిందెలతో శివునికి జలాబిషేకం చేసి,పూజలు జరిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కరుణాకర్, తిరుపతిరెడ్డి,సాయిబాబా, విష్ణువర్ధన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి,పెద్ద కొండన్న,తోకలి గోకరన్న, తోకల రవి,బాలకృష్ణ పాల్గొన్నారు.



## మిచింగ్ తుఫాన్ నష్టం నుంచి రైతులను రక్షించాలి

**పాన్‌గల్,డిసెంబర్ 5,ప్రభాతవార్త:** మిచింగ్ తుఫాన్ వల్ల రైతులకు నష్టం జరగకుండా కాపాడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కాకం బాలస్వామి మంగళవారంలో ఒక ప్రకటనలో కోరారు.మిచింగ్ తుఫాను వల్ల మండలంలోని వివిధ గ్రామాల్లో ముసురు వర్షం కురవటం జరిగిందన్నారు.మరో రెండు రోజులు ఉంటుందన్న వాతావరణ శాఖ హెచ్చరికలు ఉన్నాయన్నారు జిల్లాలోని ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఒడ్లు ఆరబోశారని గుర్తు చేశారు.ముసురుకు కుప్పలు కట్టి తడవకుండా కప్పేందుకు టార్పాలిన్లు లేక పలువురు రైతులు ఇబ్బంది పడుతున్నారని కేంద్రాల నిర్వాహకులు తార్పాలిన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.గతంలో రైతులకు వ్యవసాయ శాఖ 50 శాతం సబ్సిడీ పై తార్పలిన్లు ఇచ్చేదని,కొన్నేళ్లుగా ఆపేసారని పునరుద్దరించాలని కోరారు.వర్షాలకు కోతకు వచ్చిన చేలు నేలకొరిగి గింజలు రాలి నష్టం జరుగుతుందన్నారు.వేరుశనగ పైరు ఆకురాలి మేత నష్టపోతామని పీకిన చేల కాయలు మొలకెత్తు తాయని,మినుప చేలు కూడా దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు చెబుతున్నారని తెలిపారు.

## వీపనగండ్ల గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు

మండల అధ్యక్షుడు బీరయ్య యాదవ్, గ్రామ అధ్యక్షుడు నక్క విష్ణు



జూపల్లి కృష్ణారావు గెలుపు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**వీపనగండ్ల,డిసెంబర్ 5,ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా గ్రామ,మండల అధ్యక్షులు మాట్లాడుతూ...కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు సరైన సమయంలో ఓటు అనే వజ్రాయుధంతో బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పారని అన్నారు.వీపనగండ్ల గ్రామం నుండి 215 ఓట్ల మెజారిటీ ఇచ్చినందుకు గ్రామ, మండల కాంగ్రెస్ కమిటీ తరపున ప్రజలకు ప్రత్యేక ధన్యవాతాలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు బసవరాజ్ గౌడ్,తులసి,బాలపీరు, రామకృష్ణ,గంగన్న, నరేష్,సుధాకర్, శివ,సాయిబాబు,శిరీష,చిట్టెమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలంగాణలో అధికారం చేపడుతున్న కాంగ్రెస్ పార్టీకి శుభాకాంక్షలు

బిసి ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులుగౌడ్



మాట్లాడుతున్న బిసి ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులుగౌడ్

**మక్తల్, డిసెంబరు5 ప్రభాతవార్త:** బిసిలలో బలమైన ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ కాంగ్రెస్ పార్టీకి సుదీర్ఘంగా 35 సంవత్సరాలు పార్టీకి సేవలందించిన మక్తల్ ఎమ్మెల్యే వాటికి శ్రీహరికి మంత్రి పదవి కేటాయించాలని కోరారు. బిసి ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులుగౌడ్ మాట్లాడుతూ వాకిటి శ్రీహరి సీనియర్ నాయకులు నూతనంగా ఏర్పడిన జిల్లాలో మక్తల్, నారాయణపేట నియోజకవర్గాలు కర్ణాటక సరిహద్దు ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదు. కావున బిసిలలో బలమైన ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి రాష్ట్ర క్యాబినెట్‌లో మంత్రి పదవి కేటాయిస్తేనే బిసిలకు సముచిత స్థానం దక్కుతుందని వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక రాష్ట్ర కోశాధికారి జి. రంగప్పయాదవ్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు కుమ్మరి రాజు, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. లింగంగౌడ్, నారాయణపేట జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ ముదిరాజ్, జిల్లా నాయకులు వడ్డె రవికుమార్, వెంకటేష్, దినేష్ పాల్గొన్నారు.

# కొంపముంచిన పోస్టల్ బ్యాలెట్

## - ఉద్యోగులకు ప్రభుత్వంపై వ్యతిరేఖతకు నిదర్శనం

**మహబూబ్‌నగర్‌బ్యూరో, డిసెంబర్4,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వంపై ఉద్యోగుల్లోనూ వ్యతిరేఖత తేటతెల్లమైంది. పోస్టల్ బ్యాలెట్‌లే అందుకు నిదర్శనంగా నిలిచాయి, ఈసారి పోస్టల్ బ్యాలెట్లు కీలకంగా మారండంతో మొదటి నుంచే అభ్యర్థులు జాగ్రత్త పడ్డారు. అయితే అధికార బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులు మాత్రం లైట్ తీసుకున్నట్లు తెలిసింది. పోస్టల్ బ్యాలెట్ తమ విజయానికి సంకేతమని కాంగ్రెస్‌నేతలు చెబుతూనే ఉన్నారు. అయితే పోస్టల్ బ్యాలెట్‌లోనూ కాంగ్రెస్ అభ్యర్థులు ముందంజలో ఉండగా బీఆర్‌ఎస్ అభ్యర్థులు తీవ్రంగా వెనకబడడం గమనార్హం. అత్యధికంగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థలే పొందగా, మహబూబ్‌నగర్‌లో 2499 మంది కాంగ్రెస్‌కు ఓటు వేశారు. బీఆర్‌ఎస్‌కు మాత్రం కేవలం 753 మంది మాత్రే వేశారు. కల్వకుర్తి, మక్తల్‌లో బీఆర్‌ఎస్ కంటే బీజేపీకి అత్యధికంగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పొందం విశేషం. ఉమ్మడి జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ వివరాలు ఇలా ఉన్నాయి..

| నియోజకవర్గం | కాంగ్రెస్ | బీఆర్‌ఎస్ | బీజేపీ |
|---|---|---|---|
| మహబూబ్‌నగర్ | 2499 | 753 | 543 |
| జడ్చర్ల | 703 | 175 | 90 |
| దేవరకద్ర | 60 | 157 | 60 |
| నారాయణపేట | 700 | 256 | 11 |
| మక్తల్ | 310 | 100 | 226 |
| గద్వాల | 1022 | 377 | 136 |
| అలంపూర్ | 937 | 290 | 81 |
| వనపర్తి | 1646 | 526 | 151 |
| నాగర్‌కర్నూల్ | 1048 | 283 | 0 |
| కొల్లాపూర్ | 1019 | 374 | 130 |
| అచ్చంపేట | 1576 | 350 | 66 |
| కల్వకుర్తి | 800 | 209 | 479 |




# ప్రభుత్వ ప్రాధాన్య పథకాలను కొనసాగించాలి

● మహబూబ్‌నగర్ కలెక్టర్ జి. రవినాయక్ ● నూతన కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమావేశం



మాట్లాడుతున్న కలెక్టర్ జి. రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 05 ప్రభాతవార్త:** ప్రజలకు సేవలందించే ప్రభుత్వ ప్రాధామ్య పథకాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అన్నారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల అనంతరం మంగళవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమ్మిళిత సమావేశం నిర్వహించారు. ధాన్యం కొనుగోలు, విద్య,వైద్య, ఆరోగ్యం, హరితహారం, పెండింగ్‌లో ఉన్న ఫైళ్ల పరి ష్కారం తదితర ప్రజలకు సేవలందించే కార్యక్రమాలపై ఎక్కువ దృష్టి సారించాలని కోరారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్మిన ధాన్యం, అలాగే ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రస్తుతం అమ్మకానికి సిద్ధంగా ఉన్న ధాన్యం, ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేసిన ధాన్యం తదితర వివరాలను సమర్పించాలని వ్యవసాయ, పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. అంతేకాక రేపు సాయంత్రంలోగా 80 శాతం ట్రక్ షీట్ జనరేషన్ చేసి పంపించాలని చెప్పారు. ఈ ఆఫీస్‌లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను క్లియర్ చేయాలని అన్నారు. జిల్లాలో రాష్ట్ర శాసనసభ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించినందుకు గాను ఆయనజిల్లా అధికారులను, సిబ్బందిని అభినందించారు. రెవెన్యూ అడిషల్ కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, స్థానిక సంస్థల ఇంఛార్జిఅదనపు కలెక్టర్, డిఆర్‌డిఓయాదయ్య, డిఆర్‌ఓ కెవివి రవికుమార్, జిల్లా అధికారులు తదితరులు సమావేశానికి హాజరయ్యారు.



సమావేశానికి హాజరైన అధికారులు

# నైతిక విజయం మనదే

◆ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా.. కార్యకర్తలు నిరాశ చెందవద్దు

◆ శ్రీహరికి శుభాకాంక్షలు తెలిపిన మాదిరెడ్డి జలందర్‌రెడ్డి



**నారాయణపేట ప్రతినిధి,డిసెంబరు 05 ప్రభాతవార్త :** మక్తల్ నియోజకవర్గంలో జరిగిన శాసనసభ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ నైతిక విజయం సాధించిందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్యే అభ్యర్థి మాదిరెడ్డి జలందర్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అత్యద్భుతమైన శక్తి ప్రదర్శించిందని పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి ఓ ప్రతిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్నికలలో దాదాపు 46 వేల ట్లు సాధించిన అతి కొద్దిమంది భారతీయ జనతా పార్టీ అభ్యర్థులలో తాను ఒకడినని గర్వంగా చెప్పారు. అనేక కుట్రలు,కుతంత్రాలను ఛేదించి కార్యక్షేత్రంలో కార్యకర్తలు చెమటోడ్చారని అన్నారు. తాను సాధించిన 46 వేల ఓట్లలో ప్రతి భారతీయ పార్టీ నేతలు, కార్యకర్తల చెమట దాగి ఉందని ఆయన గర్వంగా చెప్పారు. ఈ సందర్భంగా పార్టీకోసం నిర్విరామంగా పనిచేసిన నేతలు, కార్యకర్తలు అందరికి అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికలలో ఓటమి చెందిన వారు నిరాశ చెందవద్దని బిజెపి కార్యకర్తలకు జలంధర్‌రెడ్డి ధైర్యం చెప్పారు. రాబోయే రోజులలో రెట్టింపు ఉత్సాహంతో కార్యకర్తలంతా కష్టపడాలన్నారు. ప్రతినిత్యం తాను కార్యకర్తలకు అండగా ఉంటానని నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తకు ఏ ఆపద వచ్చినా ఆదుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు. అదేవిధంగా మక్తల్‌లో గెలిచిన ఎమ్మెల్యే శ్రీహరికి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చుకోవాలని ఆయన సూచించారు.

# వాకిటి శ్రీహరి గెలుపుతో మన్యంకొండకు పాదయాత్ర



మన్యంకొండకు పాదయాత్రగా బయలుదేరిన స్వాములు

**మక్తల్,డిసెంబరు5 ప్రభాతవార్త:** ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గెలుపు ఖాయం కావడంతో నరసింహ సాయిరాం గురుస్వామి మన్యంకొండ శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి దర్శనానికి పాదయాత్రగా వెళ్లారు. పాద యాత్రకు స్థానికంగా ఉండే కాంగ్రెస్ పార్టీ నాయకులు పాదయాత్రలో పాల్గొని అభినందించారు. అభినందనలు తెలిపారు. స్వామివెంట పసుల రంజిత్‌రెడ్డి స్వామి, కె.నీలగౌడ్‌స్వామి,రాజు, స్వామి హరిదాస్ స్వామి పాల్గొన్నారు.

# ప్రపంచ నేల ఆరోగ్య దినోత్సవం

**భూసార పరీక్షల ఆవశ్యకతపై రైతులకు అవగాహన**

**మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి**



రైతు వేదికలో రైతులకు భూసార పరీక్షలపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి

**లింగాల,డిసెంబరు 05 ప్రభాతవార్త:** రసాయనిక ఎరువులు, పురుగుల మందుల వాడకాన్ని గణనీయంగా తగ్గించి వాటి స్థానంలో వర్మి కంపోస్టు, పశువులు, మేకలు, గొర్రెలు, పందులు, కోళ్ల ఎరువుల లాంటి సేంద్రీయ పోషకాలు వినియోగించడం అత్యంత శ్రేయస్కరమని మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రపంచ నేల ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రైతులకు భూసారం, భూసార పరీక్షల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 70 శాతం మంది ప్రజలు నేలను నమ్ముకునే జీవనం సాగిస్తున్నారని, జనాభా అవసరాలకు అనుగుణంగా పంట ఉత్పత్తులను పెంచే క్రమంలో విచ్చలవిడిగా రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడడం వల్ల నేల ఆరోగ్యం క్షీణిస్తుందన్నారు. పర్యావరణంలో సమతుల్యత దెబ్బతిని పంటలు పండడం కష్టతరమైందన్నారు. పెట్టుబడులు పెరిగి రైతులు నష్టాలు పాలవుతున్నారని ప్రజారోగ్యానికి విఘాతం కలుగుతుందని దీంతో భూసంరక్షణ చర్యలు అనివార్యమయ్యాయని అన్నారు. భూ సంరక్షణలో భాగంగా ప్రతి రైతు కనీసం మూడేళ్లకోసారి మట్టి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ప్రకృతి వరప్రసాదమైన నేలలో సహజంగానే కొన్ని పోషకాలు ఉంటాయని తెలిపారు. ఇటీవల నేల ఆరోగ్యం దెబ్బతినే పరిస్థితి ఉండడంతో భూసార పరీక్షల ద్వారా నేలలో ఉండే పోషకాలు తెలుసుకుని, అవసరమైన పోషకాలు సమపాళ్లలో అందించాలని సూచిస్తున్నారు. దీనివల్ల భూసారం పెరిగిపంట దిగుబడులు పెరుగుతాయన్నారు. భూసంరక్షణ చర్యలు చేపట్టి భావి తరాలకు బంగారు భూమిని బహుమతిగా అందించడానికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఈఓ సురెందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# పథకాలపై జోరుగా చర్చ

● ఆరు గ్యారంటీలపై జనాల్లో ఆసక్తి

● బస్సుల్లో మహిళలు టికెట్లు తీసుకోవద్దంటూ ప్రచారాలు

● కాంగ్రెస్ హామీలపై పుకార్లు షికార్లు




కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పథకాల కార్డు

**బిజినేపల్లి,డిసెంబరు 05 ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన ఆధిక్యం రావడంతో ఇక సర్కారు కొలువు దీరడమే తరువాయి. సీఎం అభ్యర్థిపై ఇప్పటికే ఆ పార్టీ అధిష్టానం చర్చలు జరుపుతోంది. త్వరలోనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరనుంది. ఫలితాలు వెలువడి మూడు రోజులైనా గడవక ముందే కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై జనాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. అధికారం చేపట్టబోయే కాంగ్రెస్ ప్రభుత్వం ఏయే హామీలు ఇచ్చింది, ఎలా అమలు చేస్తుంది.. అన్న చర్చ సర్వత్రా వినిపిస్తోంది. రూ. 500లకే గ్యాస్ సిలిండర్, పింఛన్లు, ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి హామీలపై ఆరా తీస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ హామీల్లో ప్రధానమైన ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంపైఅప్పుడే పుకార్లు షికార్లు చేస్తున్నాయి. బస్సుల్లో మహిళలు టికెట్లు తీసుకోవద్దని మహిళలకు డబ్బులు వస్తాయని, ఇలా పలు రకాల ప్రచారాలు వ్యాప్తి చెందుతున్నాయి.

**ఆరు గ్యారంటీలపై..** కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరకముందే పార్టీ పేర్కొన్న పథకాలపై ప్రచారం షురూ అయింది. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెలా రూ. 2500 నగదుపై చర్చ జరుగుతోంది. ప్రస్తుతం అందిస్తున్న ఆసరా పింఛన్ ఉంటుందా? దానికే రూ. 500 కలిపి అందిస్తారా? అన్న సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అలాగే రూ. 500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణంపై సైతం మహిళల్లో ఆసక్తి నెలకొంది. ఇందిరమ్మ ఇండ్ల కింద ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు, రైతు భరోసా కింద ఏటా రూ. 15వేలు, రైతు కూలీలకు ఏటా రూ.12 వేలు, వరిపంటపై రూ. 500 బోనస్ తదితర అంశాలపై రైతుల్లో ఆసక్తి నెలకొంది. తాము అధికారంలోకి వస్తే డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపడతామన్న హామీపై ఉపాధ్యాయ నియామకాలు చేపడతామన్న హామీపై నిరుద్యోగుల్లో ఆశలు నెలకొన్నాయి. యువ వికాసంలో భాగంగా విద్యార్థులకు రూ. 5 లక్షల వరకు విద్యా భరోసా కార్డు, చేయూత కింద వృద్ధులకు రూ. 4 వేల పింఛన్, రూ. 10 లక్షల ఆరోగ్యభీమా, తదితర గ్యారంటీ హామీలపై సర్వత్రా చర్చ కొనసాగుతుంది.

**అప్పుడే పలు ప్రచారాలు...** కొత్త ప్రభుత్వం ఇంకా కొలువుదీరక ముందే కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలపై పలు ప్రచారాలు షికారు చేస్తున్నాయి. కొంత మంది బస్సుల్లో వెళ్లే మహిళలు టికెట్లు తీసుకోవద్దని, మహిళలకు డబ్బులు వస్తాయని ఇలా వివిధ ప్రచారాలు చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల వేదికగా కాంగ్రెస్ హామీలపై పలు రకాల ప్రచారాలు చేస్తున్నారు. దీంతో బస్సుల్లో ఉచిత ప్రయాణంపై అప్పుడే కొంతమంది మహిళలు ప్రశ్నిస్తున్న సందర్భాలను ఆర్టీసి సిబ్బంది ఎదుర్కొంటున్నారు. దీంతో కాంగ్రెస్ ఆరు గ్యారం టీలు ప్రజల్లోకి వెళ్లిన తీరును అర్థం చేసుకోవచ్చు. ఏదేమైనా కొత్త ప్రభుత్వం కొలువుదీరిన తరువాతే గ్యారంటీల అమలుపై స్పష్టత వస్తుంది. అప్పటి వరకు ప్రచారాలు నమ్మవద్దని పలువురు సూచిస్తున్నారు.

# తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డిని ఏఐసిసి ప్రకటించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు

● బీరయ్య యాదవ్, ఎత్తం కృష్ణయ్య

**వీపనగండ్ల,డిసెంబర్ 5,ప్రభాతవార్త:** తెలంగాణ నూతన ముఖ్యమంత్రిగా ఏఐసీసీ రేవంత్ రెడ్డి పేరును ప్రకటించినందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్,మాజీ రైతుబంధు సమితి సమన్వయ అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పీసీసీ అధ్యక్ష పదవి చేపట్టిన తర్వాత కాంగ్రెస్ పార్టీని తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీకి ధీటుగా కాంగ్రెస్ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లారని అదే విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను వ్యతిరేకిస్తూ కెసిఆర్ తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా,ప్రజల వైపు నిలబడి పోరాటం చేశారని,ప్రతి విషయంలో ముక్కు సూటిగా, ధీటుగా సమాధానంచెప్పిన సత్తా,సమర్థం గలనాయకుడని రేవంత్ రెడ్డిని పొగిడారు.కొల్లాపూర్ నియోజకవర్గంనుండి కాంగ్రెస్ పార్టీనుండి ఎమ్మెల్యేగా ఎన్నికైన జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ ప్రజల అభివృద్ధి కోసంఎంతో పాటు పడతారని,ఇచ్చినప్రతి హామీని నూతన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో నిరుపేద,మధ్యతరగతి ప్రజలకు, నిరుద్యో గులకు, మహిళలకు రైతులకు తోడ్పాటు అందే విధంగా పరిపాలిస్తారని అన్నారు.

# ఐటికోర్ టీం విడియో కాన్ఫరెన్స్



విడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కోర్‌టీం సభ్యులు

**నారాయణపేట ప్రతినిధి,డిసెంబరు 05 ప్రభాతవార్త:** ఐటికోర్ టీమ్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల టెక్‌టీమ్ ఆపరేటర్స్, స్టేషన్ రైటర్స్‌కి జిల్లా పోలీస్ కార్యాలయం నుండి విడియో కాన్ఫరెన్స్ ద్వారా ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పిసి శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ శాఖ ఉపయోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం గురించి క్షుణ్ణంగా తెలుసుకుని వాటిని సమర్థవంతంగా ఉపయోగించడంలో వివిధ ఆర్టికల్ అధికారులకు సహకరిస్తూ అవసరమైన సందర్భాల్లో వారికి ఆప్స్ నిర్వహణ విషయంలో శిక్షణ ఇస్తూ సాంకేతికతను వాస్తవిక పరిస్థితులకు అనుగుణంగా ప్రతి వర్టికల్ అధికారి తన విధులను సమర్థవంతంగా నిర్వర్తించడానికి ఉపయోగపడేలా వాడటంలో అనుసంధాన కర్తగా ఉండాలని అంతే కాకుండా వివిధ స్థాయిలలో సాంకేతిక సమస్యలను తొలి దశలోనే గుర్తించి పరిష్కరిస్తూ స్టేషన్‌కు చెందిన నేర సమాచారాన్ని సిసిటిఎన్‌ఎస్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, ఆన్‌లైన్‌లో ఎలాంటివి పెండింగ్‌లో ఉంచరాదని సూచించారు.సాంకేతిక పరంగా నూతన విషయాలను తెలుసుకుని ప్రభావవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. నూతన సాంకేతిక విషయా లపై శిక్షణద్వారాఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన విషయాలను అధికారులకు ఆన్‌లైన్‌లో పంపాలని, పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన ముఖ్య విషయాలను, చేపట్టే కార్యక్రమాలకు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరచ్చాలని ఏవైనా ఫిర్యాదులు ఉంటే ఎస్‌హెచ్ఓ దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు.అన్ని నేరాలు యాక్సిడెంట్లు, సిసిటివి ల్యాండ్ మార్క్స్ అన్ని జియోట్యాగ్ ద్వారా ఎప్పటికప్పుడు క్రైమ్ మ్యాపింగ్‌లో అప్డేట్ అవుతున్నాయి లేదా చూడాలని విధుల నిర్వహణలోఏర్పడే సందేహాలు అవలంబించవలసిన విధానాలను అమలు గురించి జిల్లా పరిధిలోని ఐటికోర్ టీం సహాయం తీసుకుని విధులుసక్రమంగా నిర్వర్తించాలనితెలిపారు. కార్యక్రమంలో అన్ని పోలీస్ స్టేషన్‌లోని టెక్‌టీం ఆపరేటర్స్,స్టేషన్ రైటర్స్, ఐటి కోర్ టీమ్ వారు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కనీస సామర్థ్యాలు రావాలి

**సమగ్రశిక్ష కమ్యూనిటీ మొబిలైజింగ్ అధికారి బాలుయాదవ్ బైకాని**



సమస్యలపై మాట్లాడుతున్న బాలుయాదవ్ బైకాని

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు5 ప్రభాతవార్త:** విద్యార్థులకు కనీస సామర్థ్యాలు రావాలని సమగ్ర శిక్ష కమ్యూనిటి మొబిలైజింగ్ అధికారి బాలుయాదవ్ బైకాని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రాథమిక పాఠశాల స్థాయి కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొన్న సమగ్ర శిక్ష కమ్యూనిటీ మొబిలైజింగ్ అధికారి బాలుయాదవ్ బైకాని పాల్గొని మాట్లాడారు. కాంప్లెక్స్ సమావేశాలు ఫలప్రదంగా నిర్వహించుకోవాలని ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, తరగతి గదిలో మొబైల్‌ఫోన్ వాడకూడదని, విద్యార్థులకు తరగతి వారి కనీస అభ్యసన సామర్థ్యాలు వచ్చేలా విద్యా బోధన చేయాలని సూచించారు. ప్రతి మూడవ శనివారం నాడు ప్రతి పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి వెంకటయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

# జాతీయ సైన్స్ కాంగ్రెస్‌లో పాలమూరు సత్తా ప్రతిభ కనబర్చిన శ్లోకబిర్లా విద్యార్థులు



జాతీయ స్థాయిలో సత్తా చాటిన శ్లోకబిర్లా విద్యార్థులు

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 05 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ పోటీలలో జిల్లా విద్యార్థులు సత్తా చాటారు. జడ్చర్ల మండల కేంద్రానికి చెందిన శ్లోక పాఠశాల జడ్చర్ల విద్యార్థి బృందం జీవన, రిషి, శైన్‌సుహాస్, గైడ్ టీచర్ పరం జ్యోతి తయారు చేసిన ఎకోక్యూర్ అనే ప్రాజెక్టు రాష్ట్రస్థాయి కాంపిటిషన్‌లో అద్భుతమైన ప్రతిభను కనబరిచి జాతీయస్థాయికి ఎన్నికయింది. ఈ విద్యార్థులు ఈనెల చివరి వారంలో రాజస్థాన్ రాష్ట్రంనందు జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని డీఈఓ రవిందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్, సైన్స్ అధికారి శ్రీనివాసులు, కో ఆర్డినేటర్ షంషేర్, జిల్లా విద్యాశాఖ అధికారులు అభినందించారు.

# అనిరుధ్‌రెడ్డి గెలుపుకు సహకరించిన అందరికి ధన్యవాదాలు

● కాంగ్రెస్ పార్టీ జిల్లా సేవాదళ్ ప్రెసిడెంట్ రాజేశ్వర్‌రెడ్డి



**బాలానగర్,డిసెంబరు 05 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ జడ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగిన జనుంపల్లి అనిరుధ్‌రెడ్డికి పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ప్రజలు అడుగడుగునా ఆదరించారని, అందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గుమ్మల్ల రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ గత పదేళ్లకు పైగా జడ్చర్ల నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీకి అన్ని తానే అయి పని చేసిన జనుంపల్లి అనిరుద్‌రెడ్డి కష్టాన్ని నియోజకవర్గ ఓటర్లు గుర్తించారని తెలిపారు. ప్రజలకు సేవ చేయడానికి మాత్రమే రాజకీయాలలోకి వచ్చిన అనిరుధ్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం నడుచుకుంటారని అన్నారు. నియోజకవర్గంలో అనిరుద్‌రెడ్డి చేసిన పాదయాత్రకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందని, పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలను సైతం నెరవేర్చుతారని తెలిపారు. అవినీతికి ఆస్కారం లేకుండా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ పార్టీ, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్ని వేళలా కృషి చేస్తారని రాజేశ్వర్‌రెడ్డి ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.

# మట్టితోనే మనిషి మనుగడ



సమావేశంలో మాట్లాడుతున్న కెవికె కో ఆర్డినేటర్ డా. ప్రభాకర్‌రెడ్డి

**బిజినేపల్లి,డిసెంబరు 5 ప్రభాతవార్త :** మట్టితో మనిషి బంధం ఎనలేనిది. పుట్టినప్పటి నుంచి గిట్టేదాన్క మట్టితో మనిషిది విడదీయరాని బంధం అని కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పాలెం కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రపంచ నేలల దినోత్సవం మంగళవారం నిర్వహించారు. మట్టిని కాపాడుకోవడం మనుష్యులుగా మనందరి బాధ్యతగా గుర్తెరగాలన్నారు. నేల ఆరోగ్యం కోసం రైతులు పప్పుధాన్య పంటలను సాగు చేయాలని సూచించారు. నేల ఆరోగ్యం, పరిరక్షణ గురించి రైతులకు వివరించారు. దీనితో పాటు భూసార పరీక్షాపత్రం యొక్క ఉపయోగ విధానం గురించి క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ప్రస్తుత పంటలలో ఉన్నటువంటి కలుపు నివారణా చర్యల గురించి రైతులకు వివరించారు. ప్రస్తుతం ఉన్న వాతావరణం కారణంగా వస్తున్న పురుగులు, తెగుళ్ల గురించి వివరించారు. కూరగాయల పంటల్లో తీసుకునే జాగ్రత్తలు వివరించారు. ప్రస్తుత వాతావరణం పరిస్థితుల గురించి రైతులకు వివరించారు. అనంతరం రైతులకు విత్తనాలను అందజేశారు. కార్యక్రమంలో రామకృష్ణ, శైల, శంకర్, లావణ్య, ఇన్పుట్ సబ్సిడి డీలర్లు, రైతులు ఉన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం

## - మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్5, ప్రభాతవార్త:** పాలమూరు బిడ్డ రేవంత్‌రెడ్డి జెడ్పీటీసీ నుంచి అనతికాలంలోనే సీఎం పదవి దాకా ఎదిగం చాలా గొప్ప విషయమని మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మీడియా కన్వీనర్ సీజే బెనహర్ హర్షం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి టీపీసీసీ అధ్యక్ష పదవి చేపట్టిన నాటి నుంచి తెలంగాణలో పార్టీకి పూర్వ వైభవం వచ్చిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, దేశంలోనే ఓ ప్రత్యేక స్థానం సంపాదించుకుంటుందన్నారు. రేవంత్‌రెడ్డిని సీఎంగా ప్రకటించడంపై సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, తోపాటు ఇతర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.



# నేల, నీరే జీవరాశి అంతటికీ జీవనాధారం



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

**బిజినేపల్లి,డిసెంబరు 05 ప్రభాతవార్త:** సకల జీవరాశి మనుగడకు నేల, నీరే మూలాధారమని పాలెం వ్యవసాయ కళాశాల ఏడి డా. పుష్పలత అన్నారు. గంగారం గ్రామంలో మంగళవారం రైతు వేదికలో ప్రపంచ నేల దినోత్సవం నిర్వహించారు. రైతులనుద్దేశించి శాస్త్రవేత్తలు మాట్లాడుతూ నేలను, నీటిని ప్రాణపదంగా పరిరక్షించుకుంటూనే సేద్యాన్ని కొనసాగించాలని సూచించారు. వాతావరణ మార్పు వల్ల కరువు, వరదలు, అధిక ఉష్ణోగ్రతలు విరుచుకుపడుతున్న నేపథ్యంలో ప్రతి రైతు సేంద్రీయ వ్యవసాయ విధానాలను అవలంబించాలని సూచించారు. రసాయనాల్లేకుండా, లోతుగా దుక్కి దున్నకుండా, ఒకటికి నాలుగు పంటలు కలిపి వేసుకోవడం ద్వారా పర్యావరణ అనుకూల వ్యవసాయ పద్ధతులను అనుసరించటం ద్వారా నేలను, నీటిని సంరక్షించుకోవడం సాధ్యమవుతుందని సూచించారు మానవాళికి 95ఆహారాన్ని అందిస్తున్న నేలలను పరిరక్షించు కోవాలన్న స్ఫూర్తిని కలిగించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐక్యరాజ్యసమితికి చెందిన వ్యవసాయ ఆహార సంస్థ (ఎఫ్.ఎ.ఓ) ప్రజలు, రైతులను చైతన్యవంతం చేస్తూ ప్రతి ఏటా డిసెంబర్ 5వ తేదీన ప్రపంచ నేలల లేదా భూముల దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బి.నీతిరెడ్డి, సర్పంచ్ శేఖర్‌రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు సత్యనారాయణ, చరణ్, ఏఈఓ ఫరీద్ రైతులు పాలొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల ప్రత్యేక పూజలు

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్5,ప్రభాతవార్త:** దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యేగా మధుసూదన్‌రెడ్డి గెలుపుపట్ల మంగళవారం మదనాపురం మండలంల అజ్జకొల్లు గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.108 బిందెలతో శివునికి జలాభిషేకం చేసి,పూజలు జరిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కరుణాకర్, తిరుపతిరెడ్డి,సాయిబాబా, విష్ణువర్ధన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి,పెద్దకొండన్న,బాలకృష్ణ పాల్గొన్నారు.



ఖేడ్‌లోని షిరిడి సాయిబాబా ఆలయం

## కార్తీక దిపోత్సవానికి సర్వం సిద్ధం

**నారాయణఖేడ్, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** ఈ నెల 7వ తేదీన కార్తీక మాసాన్ని పురస్కరించుకుని నారాయణఖేడ్‌లోని షిరిడీ సాయిబాబా ఆలయం ముస్తాబైంది. ఈ నెల 7వ తేదీ సాయంత్రం గుడిలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, శ్రీఉమా మహేశ్వర కల్యాణ మహోత్సవం, కార్తీక దిపోత్సవాలను వైభవంగా నిర్వహించడానికి ఏర్పాటు పూర్తయ్యాయని ఆలయ నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సంగీత విభావరి, మహా అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి ఖేడ్ పట్టణానికి చెందిన మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక దిపోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

## ఘనంగా వరల్డ్ సాయిల్ డే



కంగ్టిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

**కంగ్టి, డిసెంబరు 5, ప్రభాతవార్త:** డబ్ల్యూఓటిఆర్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం వరల్డ్ సాయిల్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కంగ్టిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లిటిల్ స్టార్ స్కూల్ విద్యార్థులు గ్రామంలోని పురవీధులగుండా ర్యాలీ నిర్వహించారు. ఆయా పాఠశాలల విద్యార్థులు వరల్డ్ సాయిల్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభచాటిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ఆటర్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ రవి ప్రసాద్, సిఐ హనుమంతు, ఏఈఓ ప్రవీణ్ చారి, లిటిల్ స్టార్ స్కూల్ కరస్పాండెంట్ చంద్రకాంత్ గౌడ్, ఉపాధ్యయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి తడిసిన ధాన్యం



చౌటకూరులో అకాల వర్షాలకు తడిసి పోయిన ధాన్యం

**చౌటకూరు, డిసెంబరు 5, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షానానికి ఆరబెట్టుకున్న ధాన్యం తడిసి ముద్దయింది. ఐకెపి, డిసిఎంఎస్ కేంద్రాలలో సకాలంలో తూకం పెట్టుకోకపోవడం మూలంగానే వర్షానికి ధాన్యం తడిసి పోయిందని రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రైతుల నుంచి వరి ధాన్యాన్ని వెంటనే తూకం వేసుకుని కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## బిజెపిని మరింత బలోపేతం చేస్తాం



మాట్లాడుతున్న బిజెపి మండలాధ్యక్షుడు రాజు

**చిన్నశంకరంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త:** ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాలేదని, ఇక సంస్థాగతంగా బిజెపిని మరింత బలోపేతం చేస్తామని బిజెపి మండలాధ్యక్షుడు పోగుల రాజు అన్నారు. మంగళవారం నాడు చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గంలో పార్టీ విజయం కోసం తీవ్రంగా శ్రమించిన నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఓటమికి కారణాలను విశ్లేషించుకొని తిరిగి పుంజుకొని వచ్చే ఎంపీ, స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటుతామని ఆయన దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంజుల, దశరథం, ఆకుల రాజు, మెడి స్వామి, యాచం వెంకన్న, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కేతకి ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే



పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న అర్చకులు

**జహీరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీదేవి సమేతంగా కొలువున్న శ్రీకేతకి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని జహీరాబాద్ ఎమ్మెల్యేగా రెండవమారు విజయం సాధించిన కొనింటి మాణిక్‌రావు (స్వగ్రామం ఝరాసంగం) మంగళవారం దర్శించుకున్నారు. ఆలయానికి పార్టీ నాయకులతో చేరుకున్న ఎమ్మెల్యేను ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ గర్భగుడిలో ఆలయ అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజాలు నిర్వహించారు. అర్చకులు మాణిక్‌రావును ఆశీర్వచానాలు చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో టిఎస్ఐడిసి ఐర్మన్ మహ్మద్ తన్వీర్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, జడ్పీటిసి సభ్యులు వెన్నెల నరేష్, మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, నాయకులు బొగ్గుల సంగమేశ్వర్, నీల వెంకటేశం, ఎంపి సంతోష్ పాటిల్, ఆయాగ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలోని వాసవి కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే మాణిక్‌రావును బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా సన్మానించారు.

## బీరప్పను పరామర్శించిన దేవి రవీందర్

**కొండపాక, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** కుకునూరుపల్లి మండల పరిధి లోని చిన్నకిష్టాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువజన నాయకుడు కామల్ల బీరప్ప తల్లి ఆనారోగ్యంతో నాలుగు రోజుల క్రితం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపిటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట గ్రామశాఖ అధ్యక్షుడు చంద్రం, నాయకుడు సంతోష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

# చాకరిమెట్ల శ్రీసహకార ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



సునీతాలక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**శివ్వంపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త:**
నర్సాపూర్ నియోజకవర్గ అసెంబ్లీ స్థానంనుండి శాసనసభ్యురాలుగా గెలుపొందిన వాకిటి సునీతా లక్ష్మారెడ్డి మంగళవారం శివ్వంపేటమండలం చాకరిమెట్ల శ్రీసహకార ఆంజనేయ స్వామి దేవస్థానాన్ని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అంతకు ముందు దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు ఆమెకు తీర్థప్రసాదాలు అందజేశారు. పక్కనే ఉన్న నూతనంగా నిర్మించిన సీతారామచంద్ర స్వామి ఆలయంలోనూ ఆమె పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆంజనేయశర్మ ఈ దేవాలయం ప్రత్యేకతను సునీతాలక్ష్మారెడ్డికి వివరించారు. చాకరిమెట్ల దేవస్థానంవద్దకు సునీతాలక్ష్మారెడ్డి వస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు పెద్దఎత్తున అక్కడికి చేరుకొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

**ఎమ్మెల్యేని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు**

**కొల్చారం, డిసెంబర్ 5 ప్రభాతవార్త:**
నర్సాపూర్ నియోజకవర్గ అసెంబ్లీస్థానం నుండి శాసనసభ్యురాలుగా గెలుపొందిన వాకిటి సునీతా లక్ష్మారెడ్డిని మంగళవారం కొల్చారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు శివ్వంపేట మండలం చాకరిమెట్ల దేవస్థానం వద్ద మర్యాద పూర్వకంగా కలిసి సునీతాలక్ష్మారెడ్డికి ముందుగా పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకులు అహర్నిశలు కృషి చేసినవారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కొల్చారం బీఆర్ఎస్ నాయకులు చాకరిమెట్ల ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించచారు. ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డిని సన్మానించినవారిలో బీఆర్ఎస్ నాయకులు ముత్యం ప్రవీణ్‌కుమార్, నాగురి మనోహర్, వడ్ల ప్రభాకర్, పాల్వంచ కృష్ణాగౌడ్, పట్లోరి నర్సింలు, నింగోళ్ల చెన్నయ్య, శ్రీధర్, పెద్దపురం రమేష్, రాజాగౌడ్, వడ్ల ప్రభాకర్, పాండ్ర వెంకటేశం, మ్యాదరి సత్యనారాయణ, సాతెల్లి అంజయ్య, బండి శ్రీనివాస్‌నాయక్, పాంఢ్ర శ్రీనివాస్, సాతెల్లి శేఖులు, అంజని పుత్ర, పెద్దపురం అశోక్, మహ్మద్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నూతన ఎమ్మెల్యే సునీతారెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియ జేస్తున్న ముస్లింలు

## నూతన ఎమ్మెల్యే సునీతారెడ్డిని కలిసిన ముస్లింలు

**నర్సాపూర్, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల్లో వాకిటి సునీతా లక్ష్మారెడ్డి నర్సాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యేగా విజయం సాధించడంపట్ల నర్సాపూర్ ముస్లింలు మంగళవారం ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు రవూఫ్ ఆధ్వర్యంలో ముస్లింలు సునీతా లక్ష్మారెడ్డికి శాలూవాతో సన్మానించి శుబాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముస్లింల ఆదరాభిమానాలతో ఎమ్మెల్యేగా విజయం సాధించానని ఆమె అన్నారు. ముస్లింల సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయం చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మథీన్, సలీం, రాకేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన ఉప సర్పంచ్



సునీతాలక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఉప సర్పంచి వినోద్‌నాయక్

**కొల్చారం, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** నర్సాపూర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన వాకిటి సునీతా లక్ష్మారెడ్డిని మంగళవారం కొల్చారం మండలం వసురాం తండా ఉపసర్పంచి వినోద్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షులు జగన్, బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ రామచంద్ర నాయక్, మహేష్ నాయక్, రమేష్ నాయక్, యూత్ ప్రెసిడెంట్ భాస్కర్ నాయక్, అంబుర్య నాయక్, కిషన్ నాయక్, పెంట్యా, సురేష్, బాబు, రామ్‌చందర్, సామియా, లాల్య నాయక్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## గీతం ప్రొఫెసర్‌కు యూకే ఆహ్వానం

పటాన్‌చెరు, నవంబర్ 5,ప్రభాతవార్త:

గీతం స్కూల్ ఆఫ్ సెన్సిలోని గణిత శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ మోతహర్ రెజా ఈ నెల 1 నుంచి 15 తేది వరకు విద్యా పరిశోధన చేపట్టడానికి యునైటేడ్ కింగ్డమ్(బ్రిటన్)లోని డుండీ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ సెన్స్ అండ్ ఇంజనీరింగ్ ఆహ్వానించింది. యూనివర్సిటీ ఆఫ్ డుండీలోని ఎన్విరాన్మెంటల్ ఫ్యూయిడ్ మెకానిక్స్ లెక్చరర్ డాక్టర్ అనిర్బన్ గుహా స్లిప్వాల్ ఎఫెక్ట్స్ ఆన్ మైక్రోచానెల్ ఫ్లూయిడ్ స్టెబిలిటీ అండ్ బయోమెడికల్ డివెస్ట్ అప్లికేషన్స్ అనే అంశంపై పరిశోధన చేపట్టెందుకు డాక్టర్ రెజాను ఆహ్వానించారు. ప్రొఫెసర్ రెజా పర్యటనకు భారత ప్రభుత్వం సంస్థ సెర్చ్‌లోని గణిత పరిశోధనా ప్రభావం కేంద్రీకృత మద్దతు(మాట్రిక్స్) కార్యక్రమం ద్వారా ఆర్థిక సౌజన్యాన్ని అందిస్తోంది. విదేశాల్లోని విశ్వవిద్యాలయాలతో పాటు పరిశోధనా సహకారాన్ని పెంపొందించడం, గీతం హైదరబాద్‌లోని గణితశాస్త్ర విభాగాన్ని మరింత ప్రోత్సహించడం లక్ష్యంగా డాక్టర్ రెజా ఈ పర్యటనను చేపట్టారు. ఈ సహకారం ఆయన పరిశోధన పురోగతికి గణనీయంగా దోహద పడుతుందని, అదనపు నిధుల అవకాశాలను సృష్టించగలదని భావిస్తున్నారు. ఈ ఏడాది డాక్టర్ రెజా నాలుగు వ్యాసాలను ప్రముఖ సెంటిఫిక్ జర్నల్లో ప్రచురించడం పరిశోధన పట్ల ఆయన నైపుణ్యం, అంకిత భావాన్ని తెలియజెస్తుందన్నారు. డాక్టర్ రెజాకు దక్కిన ఈ గౌరవం పట్ల గీతం ఉపకులపతి ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం, గీతం హైదరబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీవ్ రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సెన్స్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ దత్తాత్రి కె.నగేశ సిస్స్ డీన్ ప్రొఫెసర్ కొల్లూరు శ్రీ కృష్ణ, మేనేజ్‌మెంట్ డీన్–పరిశోధన డైరెక్టర్ డాక్టర్ రెజా ఫణి పప్పు వివిధ విభాగాల అధిపతులు, సహోద్యాపకులు పలువురు హర్షం వెలిబుచ్చడమే గాక, ఆయనను అభినందించారు.



షాదీముబారక్ చెక్కు అందజేస్తున్న సర్పంచి స్వరాజ్యలక్ష్మీ శ్రీనివాస్‌గౌడ్

## షాదీముబారక్ చెక్కు అందజేత

**శివ్వంపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం గూడూరు గ్రామానికి చెందిన జహంగీర్, రేష్మ దంపతుల కూతురు వివాహానికి మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్ సహకారంతో మంజూరైన షాదీముబారక్ చెక్కును గ్రామ సర్పంచి స్వరాజ్యలక్ష్మీ శ్రీనివాస్‌గౌడ్ మంగళవారం వారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచి స్వరాజ్యలక్ష్మీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలు పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్లకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన పథకాలు ప్రజానికానికి వ రంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో న్యాయవాది శ్రీనివాస్‌గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ కొత్తపేట వెంకటేష్‌గౌడ్, నాయకులు బ్యాగరి నర్సయ్య, భీమనపల్లి మురళి ఉన్నారు.

## అభివృద్ధికి పట్టం కట్టిన పట్టణ వాసులు

**-బిఆర్ఎస్ నాయకులు నామ రవికిరణ్**

**జహీరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి జహీరాబాద్ మున్సిపాలిటీలో 100 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు నిర్వహించినట్లు, పట్టణ ప్రజలు ఇటీవల ముగిసిన శాసన సభ ఎన్నికల్లో అభివృద్ధికి పట్టణ ప్రజలు పట్టం కట్టారని బిఆర్ఎస్ నాయకులు నామ రవికిరణ్ అన్నారు. జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులలో బిఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావుకు 15,587 ఓట్లు పోలవగా కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్‌కు 9026 ఓట్లు వచ్చాయన్నారు. మున్సిపాలిటీలో విలీనం అయిన 5 గ్రామాలలో సైతం బిఆర్ఎస్ అభ్యర్థికి 2085 ఓట్ల మెజార్టీ వచ్చిందన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు రెండవ మారు శాసన సభ తలుపులు తట్టేలా కృషి చేసిన ప్రతి నాయకులు, కార్యకర్తలకు, ఓట్లు వేసిన ఓటర్లకు నామ రవికిరణ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ముస్లాపూర్‌లో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**అల్లాదుర్గం, డిసెంబరు 5, ప్రభాతవార్త:** అందోల్ శాసన సభ స్థానం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించిన మాజీ ఉప ఉప ముఖ్యమంత్రి సి దామోదర్ రాజనర్సింగా జన్మదిన వేడుకలను మంగళవారం మండలంలోని ముస్లాపూర్ గ్రామంలో కాంగ్రెస్‌నాయకులు ఘనంగా జరుపుకున్నారు. బర్త్‌డే కేక్‌ను కట్ చేసి ఒకిరికి ఒకరు తీపిని తినిపించుకున్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు దామోదర్ రాజనర్సింహా జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేష్, నర్సింలు, జోగినాథ్ గౌడ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నకిలి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**జిల్లా వ్యవసాయాధికారి గోవింద్**

**చిన్నశంకరంపేట, నవంబర్ 5,ప్రభాతవార్త:** రైతులకు నకిలి విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తిసుకుంటామని జిల్లా వ్యసాయాధికారి గోవింద్ అన్నారు. మంగళవారం నాడు మండల పరిధి గవ్వలపల్లిలో రైతు వేదిక భవనంలో రైతులకు,డీలర్లకు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ షాపుల యజమానులు ప్రభుత్వం అనుమతించిన విత్తనాలను మాత్రమే అమ్మాలని, రైతులు కొన్న వాటికి రశీదులను అందచేయాలని సూచించారు. సేంద్రియ ఎరువుల వాడకం పంట మార్పిడి ద్వారా భూసారం పెరిగి అధిక లాభాలను ఆర్జించవచ్చని సూచించారు. రైతులకు ఎలాంటి సందేహాలున్నా మండల వ్యవసాయాధికారులను సంప్రదించి సలహాలు, సూచనలు తీసుకోవాలి తెలిపారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి లక్ష్మీ ప్రవీణ్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గోవింద్

# ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తా

**మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్**

**జహీరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:**
శాసనసభ ఎన్నికల్లో ఓటమి పాలైనా ప్రజలకు అందుబాటులోఉండి సేవలందిస్తానని జహీరాబాద్ శాసన సభ స్థానం నుంచి ఓటమి పాలైన కాంగ్రెస్ అభ్యర్థి, మాజీమంత్రి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ జహీరాబాద్‌లో ఓడినంత మాత్రాన నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధైర్యపడాల్సిన అవసరం లేదని, ప్రజలు అందుబాటులో ఉంటూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతోందని, ఎన్నికల సందర్భంగా తాను, పార్టీ చేసిన హామీలను అమలయ్యేలా చర్యలు తీసుకుంటానన్నారు. అధికారంలో ఉండగా నియోజకవర్గంలో చేయని అభివృద్ధి ప్రతిపక్షంలో ఉండగా ఎం చేస్తారని అనుమానం వ్యక్తం చేశారు. జహీరాబాద్ మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. నియోజకవర్గంలోని పెద్ద మండలాలను విభజించి కొత్త మండలాల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. రైతులకు చేసిన ప్రతి హామిని అమలు చేస్తామన్నారు. కొత్తూర్‌లోని ట్రైడెంట్ చక్కర కర్మాగారంలో చెరుకు క్రషింగ్ నిర్వహించేలా చూస్తామన్నారు. చెరుకు రైతులకు అందాల్సిన రూ. 9 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించేలా యాజమాన్యంపై ఒత్తిడి తెస్తామన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్‌రెడ్డి, ఎంజి రాములుయాదవ్, జడ్పిటిసి సభ్యులు నాగిశెట్టి రాథోడ్, న్యాల్‌కల్, ఝరాసంగం, జహీరాబాద్ మండలాల పార్టీ అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, హనుమంతరావు పాటిల్, పి నరసింహారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హర్షద్, నాయకులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ చంద్రశేఖర్

## ఓడినా ప్రజలకు అందుబాటులో ఉండి సేవాలు అందిస్తా

**ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థి అలిగే జీవన్‌కుమార్**

**నారాయణఖేడ్, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** ఎన్నికల్లో గెలుపు ఓడటం సర్వసాధారణమేనని ధర్మసమాజ్‌పార్టీ అభ్యర్థి అలిగే జీవన్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆయన ఆయన మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజా తీర్పును గౌరవిస్తున్నానని, ఓడనా ప్రజల మధ్యే ఉండి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై పోరాటం చేస్తానన్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం, ప్రలోబాలకు లొంగకుండా ఓట్లువేసినా ప్రతి ఒక్కరికి నా అభినందనలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో గెలిపిస్తారనే నమ్మకముందని ఆయన పేర్కొన్నారు.

## న్యాల్‌కల్‌లో కుక్కల బెడద



న్యాల్‌కల్‌లో రోడ్డుపై సంచరిస్తున్న కుక్కలు

**న్యాల్‌కల్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో కుక్కల గోల అధికమయింది. గ్రామంలోని ప్రధాన రహదారి గుండా వెళ్లే వారికి కుక్కలతో భయాందోళనలు చెందుతున్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని చెప్పడం అతిశయోక్తి కాదు. వాహనాలపై వెళుతున్న క్రమంలో కుక్కలు ఒక్కసారిగా వచ్చి మొరుగుతుండటంతో ఎక్కడ కరుస్తాయో అన్న భయం ఒకవైపు, వాహనాలపై కింద పడతామేమో అన్న భయం మరోవైపు వాహనాల చోదకులను భయాందోళనలకు గురిచేస్తోంది. న్యాల్‌కల్ మండల కేంద్రం కావడంతో ఆయా గ్రామాల ప్రజలు నిత్యం ఈ రోడ్డుగుండానే మండల కార్యాలయాలకు, ప్రాథమిక ఆసుపత్రికి, ప్రభుత్వ పాఠశాల, కళాశాలలకు వెళ్లాల్సి ఉంటుంది. గ్రామంలో రోడ్ల పై సంచరిస్తూ భయానికి గురి చేస్తున్న కుక్కల నుంచి రక్షించాలని గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు వినతి చేస్తున్నారు.

## రాజారామ్ తండాలో కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు



రాజారామ్‌తండాలో సంబరాలు చేసుకుంటున్న తండా వాసులు

**కంగ్టి, డిసెంబరు 5, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ శాసనసభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ పట్లోళ్ల సంజీవ్‌రెడ్డి శాసనసభ్యులుగా విజయం సాధించడంతో మండలంలోని రాజారామ్ తండా వాసులు మంగళవారం విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. తండాలోని పార్టీ కార్యాలయం నుంచి కాంగ్రెస్ నాయకులు టపాసులు కాలుస్తూ మిఠాయిలు తినిపించుకుంటూ భాజభజంత్రీల మధ్య నృత్యాలు చేస్తూ సాధుతండా వరకు ర్యాలీగా వెళ్లి సంబరాలు చేసుకున్నారు. జై ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి, జై జై సురేష్ శెట్కార్ నినాదాలతో ర్యాలీ కొనసాగింది. తండాలో కాంగ్రెస్ పార్టీకి 166 ఓట్ల మెజార్టీ వచ్చినట్టు తండా నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పల్లవి పరశురామ్, మాజీ సర్పంచ్ ఖీరు నాయక్, మాజీ ఎంపిటిసి సభ్యులు గంగారాం, నాయకులు మణిరాం, బాబు, గులాబ్, రాంకిషన్, రవీందర్, జీవన్, చందర్,రవి, లక్ష్మణ్, శ్యామ్ సుందర్, బల్‌దేవ్ పాల్గొన్నారు.

## నర్సింహారెడ్డిని పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు

**పుల్కల్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రైతు సమన్వయ సమితి ఉమ్మడి పుల్కల్ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డిని బిఆర్ఎస్ నాయకులు మంగళవారం పరామర్శించి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్‌లోని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న నర్సింహారెడ్డిని పుల్కల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కలుకుని ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకున్నారు.

## దక్షణకాశిగా బుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయం

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**

ప్రముఖ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన ఆరుట్ల బుగ్గరామలింగేశ్వస్వామి ఆలయం కార్తీక మాసం సందర్భంగా భక్తులతో కిటకిటలాడులోంది. తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా,ఇబ్రహీంపట్నం నియోజికవర్గం మంచాల మండలం ఆరుట్ల గ్రామపంచాయితీ పరిధిలో ఈ ఆలయం కొలువుతీరింది. స్వామివారి దర్శనానికి తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారు. బుగ్గ రామలింగేశ్వర స్వామి ఉత్సవాలు నవంబర్ 27న ప్రారంభమయ్యాయి. డిసెంబర్ 12వ తేదిన ఈ ఉత్సవాలు ముగుస్తాయి. కాగా అటవీ ప్రాంతంలో పుట్టిన పవిత్రమైన సెలయేరు తూర్పు నుండి పడమరకు ప్రవహిస్తూ స్వయంబుగా వెలసిన బుగ్గరామలింగేశ్వరున్ని అభిషేకిస్తూ ప్రవహించడం ఆలయం ప్రత్యేకతగా భావిస్తుంటారు. ప్రతి సంవత్సరం శివుడికి ఇష్టమైన కార్తీక మాసంలోని మోదటి అమావాస్య నుండి మొదలుకొని పదిహేను రోజులపాటు వ్రతాలు, గంగా స్నానా లు, వనభోజనాలు, శివునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. కార్తీక మాసంలో ఇక్కడ చాలమంది సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తే కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం సమీపంలోని గుట్టపై కబీరుదాసు మందిరం, నాగన్నపుట్ట ఉంటుంది. అలయానికి వచ్చిన ప్రతి ఒక్కరు కబీరుదాసు మందిరం, నాగన్నపుట్టను దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. కార్తీక మాసంలో నాగన్నపుట్టకు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ మందిరంలో నర్సింహాబాబా అనే సాదువు ధ్యానం చేస్తూ ఇక్కడే సజీవంగా సమాధి అయినట్లు చెప్పుకుంటారు. ఇతనే 1975లో ఇక్కడ కబీరుదాసు మందిరాన్ని నిర్మించారు. ఈ ఏడాది ఘనంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. భక్తుల సౌకర్యం కోసం అర్టీసి అధికారులు ఇబ్రహీంపట్నం డిపో నుండి ఆలయానికి అరగంటకో ప్రత్యేక బస్సును నడుపుతున్నారు.

## నారాయణఖేడ్ నియోజకవర్గం నుంచి ఆయా పార్టీల అభ్యర్థులకు వచ్చిన ఓట్ల వివరాలు

**నారాయణఖేడ్, డిసెంబర్ 5 ప్రభాతవార్త:**

నారాయణఖేడ్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన 18 మంది అభ్యర్థులకు లభించిన ఓట్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

| | |
|---|---|
| 01. డాక్టరు పట్లోళ్ల సంజీవరెడ్డికి | : 90,281 |
| 02. ఎం.భూపాల్‌రెడ్డికి | : 84,515 |
| 03. జనవాడే సంగప్పకు | : 7,694 |
| 04. మహమ్మద్ అలాుహుద్దీన్‌కు | :1550 |
| 05. అలిగే జీవన్ | : 136 |
| 06. చౌహాన్ అంకోష్ | : 126 |
| 07. ప్రకాష్ రాథోడ్ | :640 |
| 08. బూతపిల్లి నర్సింలు | : 340 |
| 09. కె.రమేష్ నాయక్ | : 148 |
| 10. సట్టి గోపాల్‌రెడ్డి | : 574 |
| 11. అబ్బెంద అంజాగౌడ్ | : 400 |
| 12. పి.నర్సా రెడ్డి | : 154 |
| 13. బి.నాగేశ్వర్ | : 381 |
| 14. నీలకంటి అశోక్‌కుమార్ | :773 |
| 15. పుటాల విఠల్ | :860 |
| 16. పొన్నమాల రుక్మిణిరెడ్డి | : 1137 |
| 17. ముదిరాజ్ వెంకటేశం | : 951 |
| 18. సతీష్ వి. | : 960 |
| నోటా: | : 858 |
| మొత్తం ఓట్లు | 1,92,478 |